ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 6 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 198 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మార్పు కోసం.. అధికారంలోకి వచ్చాం.. మంత్రి పొంగులేటి



# ఎవరిని అనాధలను చేయము



## మూసీ బాధితలకు సీఎం రేవంత్ భరోసా

**హైదరాబాద్, అక్టోబర్ 5 (అక్షరం న్యూస్)**

మూసి నిర్వాసితులను ఆదుకునే అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాదలను చేయబోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు సీఎం. అంతేకాదు.. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొదని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం విమర్శించారు.శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన.. మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తా మన్నారు. మూసీ బాధితలకు అండగా ఉన్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో..

మిగతా 2లో..

### హైడ్రా, మూసీ ప్రక్షాళన
## మహా యజ్ఞం లాంటివి
### టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



### హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ
## గెజిట్ విడుదల

**హైదరాబాద్, అక్టోబర్ 5 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)కు అధికారికంగా హైపవర్స్ వచ్చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన హైడ్రా ఆర్డినెన్స్‌కు గర్నవర్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. హైడ్రా ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు. హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ ఆర్డినెన్స్‌పై సంతకం చేసిన గవర్నర్ శనివారం గెజిట్‌ను విడుదల చేశారు.

రాష్ట్రంలోని చెరువులు, నాలాలపై అక్రమ నిర్మాణాల కూల్చివేతల కోసం రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను రంగంలోకి దింపింది. జూలై 19న జీవో 99 ద్వారా హైడ్రాను ఏర్పాటు చేయగా.. అప్పటి నుంచి హైడ్రా దూసుకెళ్లింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో



మిగతా 2లో..

## 824 నివాసాలు.. 149 కూల్చివేతలు

- ఇప్పటివరకు చర్యలు అంతంతమాత్రమే
- రివర్‌బెడ్‌లోని మొత్తం 1,595 నిర్మాణాల్లో.. 1,333 వరకు మార్కింగ్
- నిరసనలు, ఆందోళనలతో 262 చోట్ల ఆగిన ప్రక్రియ
- కమర్షియల్ భవనాల జోలికి వెళ్లేందుకు వెనుకంజ
- ప్రభుత్వ ఆదేశాల తర్వాతే ముందుకుసాగనున్న యంత్రాంగం

2లో..



## ఓపిక నశించింది.. ఇదే చివరి ఛాన్స్



### రేషన్‌కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5 (అక్షరం న్యూస్)**

రేషన్‌కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.రాష్ట్రాల తీరు ఆందోళనకరమని, ఈ విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది.'ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటు లేదని మరోసారి స్పష్టంగా చెబుతున్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుంది" అని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవహారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని.. సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా.. ఈ-శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే, ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ ప్రక్రియను పూర్తి చేయగా.. మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

### త్వరలో తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్‌కు
## బియ్యం ఎగుమతి
### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 5 (అక్షరం న్యూస్)**

తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్‌కు త్వరలో బియ్యం ఎగుమతి చేయనున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పౌర సరఫరాల భవన్ నుంచి ఫిలిప్పీన్స్ ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి రోజేర్స్‌తో ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.నాణ్యత పరమైన కారణాల వల్ల గత కొన్నేళ్లుగా భారత్ నుంచి ఫిలిప్పీన్స్ బియ్యం దిగుమతి చేసుకోవడం లేదనే విషయం ప్రస్తావనకు వచ్చిందని మంత్రి అన్నారు. తెలంగాణలో ధాన్యం దిగుబడులు గణనీయంగా పెరగడంతో పాటు నాణ్యత మెరుగుపడినందున బియ్యం ఎగుమతిపై చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు.

### అధికారం పోయిందన్న అక్కసుతోనే భారాస నేతల
## దుష్ప్రచారం
### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, అక్టోబర్ 5 (అక్షరం న్యూస్)**

అధికారం పోయిందన్న అక్కసుతో పొద్దున లేస్తే చాలు.. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలపై భారాస నాయకులు దుష్ప్రచారం చేస్తున్నా రని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీ ణాభి వృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపుర్‌మెట్ బాటసింగారంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం



### మంత్రి వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నాక.. సినిమా వాళ్లు
## స్పందించడం సరికాదు
### మంత్రి పొన్నం

**హైదరాబాద్, అక్టోబర్ 5 (అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల పాలన విజయవంతంగా సాగిందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.ఆర్థిక ఇబ్బందులు అధిగమించి హామీలు నెరవేస్తున్నామన్నారు.

మిగతా 2లో..



### మరో మూడు రోజులపాటు
## వర్షాలు
### పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ !



# ఎవరిని అనాధలను చేయము

వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని కోరారు. ఇళ్లు ఇద్దామా.. డబ్బులు ఇద్దామా.. ప్రభుత్వ స్థలాలు ఇద్దామా.. అని విపక్ష నేతలను సీఎం ప్రశ్నించారు.

హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని.. ప్రజల మంచి కోసమే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు సీఎం రేవంత్. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు సీఎం రేవంత్. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు.
ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించారని.. కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటి? అని ప్రశ్నించారు.
బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ నిర్వాసితులకు పంచిపెడదామన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని.. అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు. కేటీఆర్‌కు జన్వాడలో 50 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని.. అందులో 25 ఎకరాలు ఇవ్వాలన్నారు. 'ఇవన్నీ దోచుకున్నవే కదా? మీ తాతల నుంచి వచ్చినవి కాదు కదా? 2009 నుంచి మీ ఆస్తులు ఎలా పెరుగుతూ వచ్చాయి.' అని కేటీఆర్‌ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమీని బయటకు తరలిద్దామన్న సీఎం.. అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దామని చెప్పారు. పేదలకు న్యాయం చేయడానికి ఒక కమిటీని వేస్తామని.. అందులో ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమిస్తామన్నారు. పేదల బాధ తనకు తెలుసునని.. ఏ పని చేసినా అడ్డుపడొద్దని రేవంత్ విజ్ఞప్తి చేశారు.

కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రియాక్షన్..
కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రెండు లక్షల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం పునరుద్ఘాటించారు. రెండు లక్షలపైన రుణం ఉన్న వారికి.. పైన డబ్బులు కడితే మిగతావి ఇస్తామని చెప్పామన్నారు. రుణమాఫీ జరగలేదని కేటీఆర్ దీక్ష చేపట్టారని విమర్శించారు. రెండు లక్షల పైనున్న వాళ్లకు మాత్రమే రుణమాఫీ జరగలేదని సీఎం వివరించారు. రైతులు ఎవరూ వీరిని నమ్మొద్దని హితవు చెప్పారు రేవంత్. ఏమైనా సమస్యలుంటే కలెక్టర్‌ను కలిసి అడగాలని.. సమస్యను పరిష్కరిస్తారన్నారు. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారని.. చిల్లర పనులు చేస్తే చర్లపల్లి జైలుకు వెళతారని చురకలంటించారు సీఎం.
వివేక్‌కు మంత్రి పదవి..?
ఇదే సమయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రి పదవిపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో వెంకట స్వామి కుటుంబం పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. అంతేకాదు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మరుగున పడొద్దని కాకా ఆలోచించారన్నారు. సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీని ఒప్పించి టీఆర్ఎస్‌తో పొత్తు కుదిర్చారన్నారు. టీఆర్ఎస్‌కు 42 ఎమ్మెల్యే, 5 ఎంపీ సీట్లు ఇప్పించడానికి ప్రధాన కారణం కాకా నే అని అన్నారు. కాకా వల్లనే ఆనాడు బీఆర్ఎస్(టీఆర్ఎస్) బలపడిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అసూయతో కాకాను వదిలేశారని సీఎం విమర్శించారు. మల్లిఖార్జున ఖర్గే సూచనతో వివేక్ వెంకటస్వామిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చానని రేవంత్ రెడ్డి చెప్పారు. వెంకటస్వామి సూచన మేరకే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టారని.. తుమ్మిడి హట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మన కళ్లముందే కట్టడం, కూలిపోవడం కూడా జరిగిందని సీఎం విమర్శించారు.

# 824 నివాసాలు.. 149 కూల్చివేతలు

**హైదరాబాద్, అక్టోబర్ 5 (అక్షరం న్యూస్)**
మూసీ సుందరీకరణలో భాగంగా కూల్చివేతల ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. ఆయా ప్రాంతాల్లో ఇప్పటివరకు రివర్‌బెడ్ కింద గుర్తించిన మొత్తం నిర్మాణాల్లో 25 శాతం కూడా తొలగించలేదు. అయితే మూసీ మురికి నుంచి ఉపశమనం పొందాలంటే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు వెళ్తే బాగుంటుందని రెవెన్యూ అధికారులు గంటలకొద్దీ కౌన్సిలింగ్‌లు ఇస్తున్నప్పటికీ చాలామంది ఆసక్తి చూపించడం లేదని తెలుస్తోంది. ఆపరేషన్ మూసీలో భాగంగా హైదరాబాద్ జిల్లాలో నదీ గర్భం (రివర్‌బెడ్)లో మొత్తం 1,595 నివాసగృహాలు, కమర్షియల్ భవనాలు, నిర్మాణాలను గుర్తించారు. ఈ మేరకు మూసీ ప్రభావిత మండలాల్లో 1,333 వరకు మార్కింగ్ చేశారు.

మిగతా 262 చోట్ల ఆర్‌బీ-ఎక్స్ గుర్తులు పెట్టేందుకు వెళ్లిన అధికారులను స్థానికులు అడ్డుకుని నిరసనలు తెలియజేయడంతో వెనక్కి వచ్చారు. కాగా, మార్కింగ్ చేసిన వాటిలో 824 ఇళ్లు ఉండగా.. 771 వరకు దుకాణాలు, షెడ్డు, ఇతరత్రా కమర్షియల్ నిర్మాణాలున్నాయి. అయితే నివాసగృహాల్లో 149 వరకు మాత్రమే కూల్చివేయగా.. మిగతా యజమానులను ఒప్పించి పంపించేందుకు అధికారులు పడరాని పాట్లు పడుతున్నారు. తహసీల్దార్ల ఆధ్వర్యంలో ముగ్గురు, నలుగురు సిబ్బంది తమ పరిధిలోని బస్తీలకు వెళ్లి మాట్లాడుతున్నప్పటికీ డబుల్ బెడ్‌రూమ్‌లకు వెళ్లేందుకు ముందుకురావడం లేదని తెలుస్తోంది.

ఇది మా అడ్డా..!
సైదాబాద్, హిమాయత్‌నగర్, నాంపలి మండలాల్లోని వివిధ బస్తీలు, కాలనీలకు చెందిన 193 మందిని మలక్‌పేట్‌లోని పిల్లిగుడిసెలు, జియాగూడ, ప్రతాపసింగారం, జంగంమెట్‌లోని రెండు పడకల గృహసముదాయానికి తరలించారు. అయితే నాంపల్లి, బహదూర్‌పురా, ఓల్డ్ మలక్‌పేట్, చాదర్‌ఘాట్ ప్రాంతాల్లో తమ తాత, ముత్తాతల నుంచి వారసత్వంగా కొనసాగుతున్న దుకాణాలు, కారా?నాలను, వ్యాపార సముదాయాలను వదిలి వెళ్లేందుకు యజమానులు ముందుకురాని పరిస్థితి నెలకొంది. తమ నిర్మాణాలకు రివర్‌బెడ్ మార్కింగ్ వేస్తే బాగుండదని, ఇది తమ అడ్డా.. అంటూ అధికారులను బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది.
వారం రోజుల క్రితం ఓల్డ్ మలక్‌పేట్‌లోని శంకర్‌బస్తీలో ఉన్న వివిధ కమర్షియల్ బిల్డింగుల దగ్గరకు వెళ్లిన రెవెన్యూ సిబ్బందిని ముట్టడించి వాగ్వాదానికి దిగడంతో వారు అక్కడి నుంచి తిరిగి వెళ్లినట్లు సమాచారం. తమకు మూసీ ఇబ్బందులేమీ లేవని, అనవసరంగా వచ్చి ఇబ్బందులు పడితే బాగుండదని హెచ్చరించినట్లు తెలిసింది. కాగా, రివర్‌బెడ్ కింద ఉన్న నివాసగృహాలకు ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కమర్షియల్ భవనాల యజమానులకు ఇవ్వకపోతుండడంతో చాలామంది ఆసక్తి చూపించడం లేదు. తప్పనిసరిగా ఖాళీ చేయాలంటే తమకు నష్టపరిహారం ఇవ్వాలని యజమానులు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన తర్వాతనే అధికారులు కమర్షియల్ భవనాల జోలికి వెళ్లనున్నారు.

ఉన్నతాధికారుల సమీక్షతో పరేషాన్..
మూసీనది ప్రక్షాళన.. రెవెన్యూ అధికారులకు కత్తిమీద సాములాగా మారింది. ఓవైపు రివర్‌బెడ్ మార్కింగ్ చేసిన ఇళ్లను సకాలంలో కూల్చివేసి, అక్కడివారిని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు తరలించాలని, మరోవైపు కమర్షియల్ బిల్డింగులను కూల్చివేసేందుకు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తుండడంతో పరేషాన్ అవుతున్నారు. మూసీనదీ తీరం నుంచి ఖాళీ చేయాలని కోరుతున్నప్పటికీ చాలామంది ఆసక్తి చూపకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.
నిర్వాసితులతో సమావేశాలు, తరలింపు పక్రియ, ఉన్నతాధికారుల సమీక్ష, స్థానిక ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లతో రెండు వారాలుగా సతమతమవుతున్నామని పలువురు తహసీల్దార్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, మొదటి దశలోని రివర్‌బెడ్ పరిస్థితి ఈ విధంగా ఉంటే.. రెండో దశలో చేపట్టనున్న బఫర్‌జోన్ కూల్చివేతలు ఎలా ఉంటాయోనని ఇప్పటి నుంచే వారు కలవరపడుతున్నారు. మొత్తంగా మూసీ సుందరీకరణ ప్రక్రియ నిర్వాసితులతో పాటు అధికారులను సైతం హడలెత్తిస్తోంది.

# మార్పు కోసం.. అధికారంలోకి వచ్చాం.. మంత్రి పొంగులేటి

### ఇందిరమ్మ రాజ్యంలో అందరికి సంక్షేమ ఫలాలు అందిస్తాం
### భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నాం
### రైతులకు శాశ్వత పట్టా పాస్ పుస్తకాలు
### ధరణి లోపాలను సరిచేస్తున్నాం
### వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నల్గొండ -మార్పు కోసం, ఇందిరమ్మ రాజ్యం కోసం తాము అధికారంలోకి వచ్చామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఇందిరమ్మ రాజ్యంలో జరుగుతున్న మార్పుల ప్రతిఫలాలు అందరికీ అందజేయడమే తమ ధ్యేయమని అన్నారు.. నల్లగొండ జిల్లా తిరుమలగిరి -సాగర్ మండలం, నెల్లికల్ లో ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన పైలెట్ ప్రాజెక్టును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సీఎల్పి నేత జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి నేడు స్వయంగా పరిశీలించారు.

అనంతరం పొంగులేటి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ఏ ఒక్క రైతన్నకు భూమి విషయంలో ఎటువంటి భయం లేకుండా చేస్తామని, దీనిలో భాగంగా యాచారం, తిరుమలగిరి మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామన్నారు. వాటి పరిష్కారంతో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో ఏ ఒక్క రైతన్నకు భూమి విషయంలో భయం లేకుండా చేస్తామన్నారు.

ధరణితో బీఆర్ఎస్ ప్రభుత్వంలో తిప్పలు..

ధరణి పోర్టల్ తో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటలు ఆడిందన్నారు. ఇప్పుడు 2020చట్టాన్ని సవరణ చేస్తూ.. ప్రజలకు అనువైన ఆర్.ఓ.ఆర్ చట్టం అమలు చేస్తామన్నారు. ఈ చట్టాల విషయంలో ప్రతిపక్ష పార్టీల సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్నారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య వివాదం ఉన్న భూమి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలతో భూమి లేకున్నా పాస్ పుస్తకాలు సృష్టించి రైతుబంధు పొందారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన రైతులకు లబ్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు. డిసెంబర్ నాటికి అర్హులైన పేదలకు ప్రభుత్వ భూములు పంచుతామన్నారు.

## 36వ రక్తదానం చేసిన సామాజిక కార్యకర్త గొల్ల పెల్లి నరేష్



**చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 05 (అక్షరం న్యూస్ )**
కరీం నగర్ జిల్లాచొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామస్తులు ,సోషల్ ఆక్టివిస్ట్ , చొప్పదండి లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గొల్ల పెల్లి నరేష్
హైదరాబాదులోని ఎల్బి నగర్ కామినేని ఆసుపత్రి లో అత్యవసర సమయములో ఒక మహిళకి తన బి నెగిటివ్ రక్తాన్ని 36 సారి దానం చేసారు. గత 10 సం" ల గా అత్యవసర సమయంలో రక్త దానం చేసి విలువైన ప్రాణాలను కాపాడు తున్నందుకు చాలా సంతోషకరం గా వుంది అని నరేష్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు పెళ్లిరోజు మరియు వివిధ శుభకార్యాలు రోజులలో రక్తదానం చేసి విలువైన ప్రాణాలు మరియు ప్రతియువకుడు ప్రతి మూడు నెలలకు ఒకసారి ముందుకు వచ్చి రక్తదానం చేసివిలువైన ప్రాణాలను కాపాడాలని గొల్లపెల్లి నరేష్ కోరారు.

## చొప్పదండి మండల ఏమ్మార్పీఎస్ అధ్యక్షునిగా సీపెల్లి నరేష్

**చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 05 (అక్షరం న్యూస్ )**
చొప్పదండిమండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా సిపెల్లి నరేష్ నీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ ఆధ్వర్యంలో ఎన్నిక అయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ హక్కులను కాపాడడంలో, అభివృద్ధి సాధించడంలో నా వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఆర్నకొండ గ్రామ అధ్యక్షుడిగా మోదుంపెల్లి సంపత్ , ఉపాధ్యక్షులుగా గద్దపాక అనిల్, ప్రధాన కార్యదర్శిగా చిలుముల మహేష్, కార్యదర్శులుగా మోదంపల్లి శేఖర్, ఉదయ్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంజి బాబు, ఎమ్ఎస్పీ ఎస్ ప్రెసిడెంట్ కొత్తూరు రాజన్న , రామడుగు ప్రెసిడెంట్ చిలుముల లక్ష్మణ్ , ఎంఎస్పిఎస్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ తడగొండ శంకర్ పాల్గొన్నారు.



## కాలినడకన భద్రాచలం రాముల వారి దర్శనం



**చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 05( అక్షరం న్యూస్ )**
చొప్పదండి పట్టణంకు చెందిన తొడుపునూరి రాములు(72) కాలినడకన భద్రాచలం వెళ్లి రాముల వారి దర్శనం చేసుకున్నారు %ఎ%70 సంవత్సరాల వయసు లో కాలినడకన భద్రాచలం వెళ్లి రావడం నిజంగా చాలా అభినందనీయం,ఇంతేకాక ఇంతకు ముందు కూడా కాలినడకన తిరుమల, తిరుపతి,కాశీకి కూడా వెళ్లినారు.. వీరిని అభినందిస్తూ చొప్పదండి మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో వైశ్యభవన్ లో సంఘం నాయకులు శాలువా తో సన్మానించడం చేశారు.ఈ కార్యక్రమం లో చొప్పదండి పట్టణ ఆర్య వైశ్య కుటుంబీకులు పాల్గొన్నారు.

## దుర్గా దేవి అమ్మ వారి దగ్గర పూజలు చేసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 05 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గల శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు భాగంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బద్దం శశిధర్ రెడ్డి, కళ్లెం నవీన్ కుమార్, ముత్యాల నిఖిల్ రెడ్డి, జాగిరి సాగర్, బూరుగు శ్రీకాంత్, వైభవ్, అరుణ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు



## హైడ్రా, మూసీ ప్రక్షాళన
# మహా యజ్ఞం లాంటివి

**నిజామాబాద్, అక్టోబర్ 5 (అక్షరం న్యూస్)**
హైడ్రా , మూసి ప్రక్షాళన మహా యజ్ఞం లాంటివి.. అవి ఆగబోవని టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. హైడ్రా ఆపితే హైదారాబాద్ మరో వయనాడ్ అవుతుందన్నారు.హైడ్రా జిల్లాలకు విస్తరిస్తామని.. ప్రభుత్వ స్థలాలు అక్రమిస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని హెచ్చరించారు.రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అన్న హరీష్ రావు .. మాట తప్పారని చెప్పారు. సవాలు విసిరి వెనక్కి తగ్గడంతో ఆయనపై గౌరవం తగ్గిందన్నారు మహేశ్ కుమార్. మూసీ సుందరీకరణపై డీపీఆర్ సిద్ధం కాలేదు అపుడే నిధులు ఎలా మల్లిస్తారని ప్రశ్నించారు. కేటీఆర్ అమెరికాలో చదివాడా లేదా సర్టిఫికెట్ కొన్నాడా..? అని ఎద్దేవా చేశారు.కటీఆర్ పై కోపంతోనే మంత్రి కొండా సురేఖ మాట్లాడారు.. పీసీసీ సూచనతో ఆమె తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నారని చెప్పారు. త్వరలో నామినేటెడ్, పార్టీ పదవుల భర్తీ ఉంటుందన్నారు మహేశ్ కుమార్ గౌడ్. రాష్ట్ర మంత్రి వర్గంలో నిజామాబాద్ జిల్లాకు త్వరలో చోటు దక్కుతుందన్నారు.

## హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ
# గెజిట్ విడుదల

ఉన్న అనేక అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చి వేసింది. అయితే ఈ కూల్చివేతలపై పలు చోట్ల తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించగా.. హైడ్రా చట్టబద్ధతపై కోర్టు కూడా ప్రశ్నించింది. జీవో 99పై స్టే ఇవ్వాలంటూ అనేక మంది హైకోర్టులో పిటిషన్‌లు వేశారు. ఈ క్రమంలో హైడ్రాకు ఎదురవుతున్న ఆటంకాలు తొలగిస్తూ ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ రూపకల్పన చేసింది.

జీహెచ్ఎంసీ చట్టం 1955లో 374 బీ సెక్షన్ చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారు. ఓఆర్ఆర్ పరిధి వరకు ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, నాలాలు పరిరక్షిస్తూ సర్వాధికారాలు ఇచ్చేలా చట్టం రూపొందించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో అధికారాలను హైడ్రాకు బదలాయించారు. ఈ ఆర్డినెన్స్‌కు కేబినెట్ ఆమోదం తెలపడంతో ఫైల్‌ను రాజ్‌భవన్‌కు పంపింది. ఈ ఆర్డినెన్స్‌కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలిపారు. గవర్నర్ వ్యక్తం చేసిన పలు సందేహాలకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ ఇప్పటికే వివరణ ఇచ్చారు. ప్రభుత్వ వివరణలతో సంతృప్తి చెందిన గవర్నర్ హైడ్రా ఆర్డినెన్స్ ఫైల్‌పై సంతకం చేశారు. ఆపై గెజిట్‌ను విడదల చేశారు. గెజిట్ విడుదలతో హైడ్రాకు ఎదురులేకుండాపోయింది. ఇక చట్టబద్ధత లభించడంతో హైడ్రా మరింత వేగంగా దూసుకుపోనుంది. చెరువులు, నాలాలపై ఉన్న అక్రమ నిర్మాణాల విషయంలో తగ్గేదే లే అన్నట్లు చెలరేగిపోనుంది హైడ్రా.

## అధికారం పోయిందన్న అక్కసుతోనే భారాస నేతల
# దుష్ప్రచారం

ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా భాస్కరాచారి, పాలకవర్గం సభ్యులకు ఈ సందర్భంగా మంత్రి అభినందనలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద పండ్ల మార్కెట్ గడ్డిఅన్నారం అని.. అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని పాలకవర్గానికి సూచించారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..
"పదేళ్ల పాలనలో నాటి భారాస సర్కారు ఏకకాలంలో లక్ష రూపాయలు రైతు రుణమాఫీ చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి చూపించింది. భారాస హయాంలో సన్న ధాన్యం క్వింటాట్‌పై రూ. 500 బోనస్ ఇవ్వాలనే ఆలోచన ఎందుకు రాలేదు? మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం అంటే వద్దన్నారు. ఇప్పుడు బతుకమ్మ పండుగ వస్తే మహిళలంతా సంతోషంగా సొంతూళ్లకు వెళ్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలపెట్టిన మూసీ ప్రక్షాళనకు అంతా సహకరించాలి. త్వరలోనే సీఎం ఆదేశాల మేరకు రైతాంగం, ట్రేడర్ల సౌకర్యార్థం శాశ్వత మార్కెట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది" అని సీతక్క తెలిపారు.

## మంత్రి వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నాక..
## సినిమా వాళ్లు స్పందించడం సరికాదు

"రైతుల పేరుతో మొన్న భాజపా.. నేడు భారాస ఆందోళనకు దిగాయి. ఆ రెండు పార్టీలు ఒకటే.. అందుకే ఒకరి తర్వాత ఒకరు ఆందోళన చేశారు. వరద నష్టం రూ.10వేల కోట్లు జరిగితే.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.400 కోట్లు. మంత్రి కొండా సురేఖ విషయంలో సంయమనం పాటించాల్సి ఉంది. ఆమె వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నాక సినిమా వాళ్లు స్పందించడం సరికాదు. వ్యాఖ్యలను మంత్రి వెనక్కి తీసుకున్నాక సమస్య ముగిసినట్టే. బలహీనవర్గాల మహిళా మంత్రి ఒంటరి కాదు" అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## మరో మూడు రోజులపాటు వర్షాలు

హైదరాబాద్: రానున్న మూడు రోజులపాటు తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది. సోమవారం ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని చెప్పింది.ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బంగాళాఖాతంలో శనివారం ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ప్రస్తుతం రాష్ట్రంలో రెండు రోజులుగా ఎండ వేడి భారీగా పెరిగిపోయింది. దీంతో పల్లెలు, పట్టణ ప్రాంతాల్లో ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆకాశం మేఘావృతమై ఉన్నప్పటికీ వర్షాలు మాత్రం ఒకటి, రెండు చోట్లనే కురుస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో రానున్న మూడు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## దేవి నవరాత్రి ఉత్సవల్లో... జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మచ్చేందర్.

**మెదక్ బ్యూరో /కంగ్టి /అక్టోబర్05(అక్షరం న్యూస్):**
దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా...నారాయణఖేడ్ నియోజకవర్గంలోని
కంగ్టి మండల్ ఎంకెమూరి గ్రామం లో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ ఎన్ఆర్ ఐ గుట్టప్ప మచ్చేందర్ ను పాలకమండలి శాలువాకప్పి ఘనంగా సత్కారించారు. ఆయనతో పాటు జీఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు నారాయణఖేడ్ ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ బసిత్, నాగల్గిద్దా మాజీ వైస్ ఎంపిపి పండరి యాదవ్, సీతారామ్ తాండ తాజా మాజీ సర్పంచ్ రాజు నాయక్, నారాయణఖేడ్ గీతా సహకార సంగం డైరెక్టర్ శంకర్ గౌడ్, గుట్టప్ప శ్రీనివాస్, పండరి ముదిరాజ్, మారుతీరెడ్డి, సంతోష్ రెడ్డి, పండరి రెడ్డి, హన్మంత్ రెడ్డి,వెంకట్ రెడ్డి,రాజు పటేల్, జైపాల్ రెడ్డి, ఎంకేమూరి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరాయ్యారు



# వైద్య విద్యను అభ్యసించేందుకు పానేం హర్షిత కు ఆర్థిక సాయం ..

**ఖమ్మం/ వైరా అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)**

దుద్దుపూడి గ్రామానికి చెందిన కొనకంచి జోజి, ప్రకాశం దంపతుల మనమరాలు పానెమ్ హర్షిత కు వైద్య విద్యను అభ్యసించుటకు సీటు రావడం జరిగింది . కానీ హర్షిత చిన్నతనంలోనే తన తల్లిదండ్రులను కోల్పోవడం వలన తన తాతగారైన దుద్దిపూడి గ్రామానికి చెందిన జోజి- ప్రకాశం తన ఇద్దరు మనవరాళ్లను చాలా కష్టపడి ,ఆస్తులు లేకపోయినా , తనకున్న దాంట్లో పిల్లల్ని చదివిచ్చి పెద్ద చేయడం జరిగింది. పానేం హర్షిత యొక్క తెలివితేటలకు మెచ్చి ఇంటర్మీడియట్ వరకు ఎంతో మంది ఎన్నో వదులుగా సహాయం చేశారు కానీ ఇటీవల మెడిసిన్ లో ఎంబీబీఎస్ సీటు వచ్చినప్పటికీ అంత పెద్ద చదువు చదివించే ఆర్థిక స్తోమత లేదని తెలుసుకున్న వైరా ప్రాంతానికి చెందిన కట్టా కిరణ్ (25000/-) కట్టా శేఖర్ బాబు (10000/-) లను జిల్లా దిశా కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున రావు అభ్యర్థన, పేదవారికి సహాయం చేయాలని మంచి గుణం,అదేవిధంగా వారి చదువుకు తోడ్పడాలని ఆలోచన కనుగొనంగా దుద్దుపూడి బిఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి మోటపోతుల సురేష్ ఆధ్వర్యంలో వారు పానేం హర్షితకు 35 వేల రూపాయలు సహాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారు బాగా చదివి మంచి పేరు తెచ్చుకొని పేదలకు వైద్యం అందించాలని కోరాటం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మద్దిల రవి ,వర్తక సంఘం నాయకులు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు ,ప్రముఖ వైద్యులు, మాజీ లైన్స్ క్లబ్ గవర్నర్ కాపా మురళీకృష్ణ ,నాయకులు సూర్యదేవర శ్రీధర్, కట్టా నరసింహారావు ,కట్టా శేఖర్ , కొత్త నరసింహారావు ,పాటీ రామకృష్ణ, దామినేని సత్యనారాయణ ,గంజి సైదులు , కొత్తపల్లి నాగార్జున,గుజ్జర్లపూడి ఏసోబు , కొనకంచి



ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇచ్చిన దాతలకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సాయా పంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాంతారావు





**మద్నూర్ / అక్టోబర్ 05**
**(అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ మార్కెట్ కేంద్రంలో జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు సాయా పంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని మార్కెట్ కమిటీ ఇంచార్జ్ సెక్రెటరీ రామ్ నాథ్ రావు తెలిపారు. శనివారం రోజున మార్కెట్ కమిటీలో ఏర్పార్చిన కొనుగోలు కేంద్రంలో వ్యవసాయ రైతన్నలు పండించిన సోయను కొనుగోలు కేంద్రానికి తీసుకోరావడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు పూజలు నిర్వహించి సాయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం రైతులకు అండగా భరోసాగా ఉండటానికి సాయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు లాభర్జనలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రంలో సాయా క్వింటల్ ధర 4, 892 రూపాయలకు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతన్నలు ప్రవేటు వారికి అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని రైతన్నలకు ఎమ్మెల్యే కాంతారావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేస్తూ రాష్ట్ర అన్ని వర్గాల ప్రజల యొక్క మన్నాలను పొందటం జరుగుతుందని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి కీ నేను అందుబాటులో ఉండి విద్య, వైద్యం, వ్యవసాయం కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. సాయా కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కాంతారావు, మార్కెట్ కమిటీ ఇంచార్జ్ సెక్రెటరీ రామ్ నాథ్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, సొసైటీ సెక్రటరీ బాబు రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, చౌలవార్ హన్మాండ్లు (స్వామి ), వాటనల్ వార్ రమేష్, మాజీ జడ్పీటీసీ సాహెబ్ రావు, రామ్ పటేల్, జావీద్ పటేల్, కొండా గంగాధర్, అమూల్, బండి గోపి, విట్టల్ గురూజీ, గడ్డం లక్ష్మణ్, సంతోష్ పటేల్ కొడ్చిరా, బాలు యాదవ్, రాజు, తదితరులు, వ్యవసాయ రైతన్నలు పాల్గొన్నారు.

## మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో కాక జన్మదిన వేడుకలు

**జ్యోతి నగర్ అక్టోబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని చౌరస్తాలోని జాతీయ మాల మహానాడు సంఘం రామగుండం పట్టణ అధ్యక్షుడు మాలెం మధు ఆధ్వర్యంలో కాక జి వెంకటస్వామి 95వ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. కాక వెంకట స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామగుండం పట్టణ అధ్యక్షుడు మాలెం మధు మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణను తీసుకురావడంలో ప్రధానోపాత్ర పోషించినటువంటి కాకా వెంకటస్వామి జన్మదినం వేడుకలు నిర్వహించడం చాలా గర్వంగా ఉంది అని అన్నారు అంతే కాకుండా ఇక్కడ ఉన్నటువంటి ఎఫ్సీఐ తీసుకురావడంలో మరియు ఇక్కడ ఉన్నటువంటి కార్మికులకు పెన్షన్ మరియు తెలంగాణ ప్రజలకు హైదరాబాదులో 70 వేల పట్టాలు ఇప్పించడం ఘనత వారిది అని అన్నారు .అంతేకాకుండా ఇక్కడ ఉన్నటువంటి సింగరేణి కార్మికులకు పెన్షన్ల ఇప్పించడంలో మొట్టమొదటిగా ప్రతిపాదన పెట్టి వారికి పింఛన్ ఇప్పించిన ఘనత వారిది అని వారు అన్నారు.వారికి భారత రత్న అవార్డును కూడా ప్రధానం చేయాలని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు పిట్టల వెంకటి నంది నాగేష్ , నూకల మొండి కాంట్రాక్టర్ కార్మికుల సంఘం మధ్యల శ్రీనివాస్, మంత్రిఐలయ్య దేవ వెంకటేశం మరియుకొండా కుమార్ ఎరుకల లింగమూర్తి నంది నరేష్ అప్పల పోశం జంజుపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## చత్తీస్ ఘడ్ లో ఎన్కౌంటర్ పేరిట 36 మందిని కాల్చి చంపిన మృత్యు కాండను ఖండించండి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ**

**జ్యోతి నగర్ అక్టోబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఈనెల 4న ఛత్తీస్ ఘడ్ రాష్ట్రములో రాష్ట్ర, కేంద్ర పోలీస్ లు 32 మంది కి పైగా మావోయిస్టు పార్టీ వారిని కాల్చి చంపడాన్ని సి.పి.ఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ ఖండిస్తున్నదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంత ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.. నారాయణ పూర్ దంతెవాడ సరిహద్దు నేందురు తులతులి అడవుల్లో మావోయిస్టులు సమావేశం అయినట్లుసమాచారం తో కుంబింగ్ చేసి ఎన్కౌంటర్ తో కాల్చేశారు. ఇది దుర్మార్గపు చర్య.హెూం మంత్రి అమిత్ షా ప్రకటించినట్లు కగార్ ఆపరేషన్ ఎన్కౌంటర్ గా స్వస్టమౌతున్నది. ఈ మధ్యకాలంలో 180 పైగా మృతువాతపడ్డారు. చట్ట ప్రకారంగా అరెస్టుచేయడానికి బదులు విచారణ ద్వారా శిక్షించడానికి బదులు చంపి వేయడం చట్ట వ్యతిరే రాజ్యాంగ వ్యతిరేక చర్యక భావిస్తున్నాం. అని అన్నారు.ఈ విధానాన్ని మాను కోవాలని ప్రభుత్వానికి స్పష్టం చేస్తున్నాం. చట్ట వ్యతిరేక చర్యలకు చట్ట ప్రకారం శిక్షించాలి తప్ప ఇలా రాజ్యం మూకుమ్మడి హత్యాకాండ కు పూనుకోవడం దుర్మార్గ చర్య గా ఆయన అభివర్ణించారు.

## నూకల నరేష్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించినతెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)**

తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి మృతదేహాన్ని వారి స్వగృహమైన పురుషోత్తమయ గూడెంలో సందర్శించి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు రామసహాయం సురేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు రాములు నాయక్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ వారితో. పాటు పాల్గొని నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ ఉన్నారు.

## ప్రభుత్వ స్థలంలో నిర్మించిన గుడిసె తొలగింపు.





**ములుగు/నూగూరు వెంకటాపురం/అక్టోబర్ 5/ అక్షరం న్యూస్:-**

ప్రభుత్వ స్థలం ఆక్రమించిన వారిపై రెవెన్యూ అధికారులు శనివారం కొరడా జులిపించారు. మండల పరిధిలోని బీసీ మరి గూడెం గ్రామ పంచాయతీ రంగరాజపురం కాలనీలో నివాస ముంటున్న వ్యక్తులు సర్వేనెంబర్ నాలుగులో గల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి గుడిసె నిర్మిస్తు న్నారని గ్రామస్తులు తహశీల్దార్ లక్ష్మీరాజయ్య కు సమాచారం అందించారు.స్పందించిన తహ శీల్దార్ రెవెన్యూ సిబ్బందిని ఆక్రమిత స్థలం వద్దకు పంపించి ప్రభుత్వ స్థలంలో నిర్మించిన గుడిసెను జెసిబి సహాయంతో వెంటనే తొలగిం చారు.ప్రభుత్వ స్థలంగా ప్రకటించి ఆక్రమించిన వారు శిక్షార్హులని బోర్డును ఏర్పాటు చేశారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించినట్ల యితే చట్టపరమైన చర్యలు తీసుకొని స్థలాలను స్వాధీనం చేసుకుంటామని ఆక్రమణదారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గిర్ధావర్ మల్లయ్య రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కోలాహలంగా సిబిఐటి కళాశాలలో దసరా, బతుకమ్మ వేడుకలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 05/ అక్షరం న్యూస్ : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ బతుకమ్మ ఉత్సవాలు అని సీబీఐటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు అన్నారు. సిబిఐటిలో దసరా, బతుకమ్మ పండుగలను ప్రత్యేకంగా, ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థినిలు సంప్రదాయ వస్త్రధారణలో కళాత్మకంగా బతుకమ్మను పేర్చి, ఆటపాటలతో వేడుకలు నిర్వహించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా పూలతో ముస్తాబైన బతుకమ్మను అందరూ కలిసి ఆడుతూ పాటలతో, ఉత్సాహంగా పూజలు నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయ కీర్తనలు ఆలపించడం ద్వారా పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థినులు బతుకమ్మ పాడుతూ, బతుకమ్మ చుట్టూ ఆడిన తీరు అందరినీ ఆకట్టుకుంది. అనంతరం సివి నరసింహులు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేకతకు, మహిళా సశక్తికరణకు ప్రాధాన్యతనిచ్చే పండుగ అని వ్యాఖ్యానించారు. విద్యార్థులు ఉత్సాహభరితంగా పాల్గొనడం, కళాశాలలో పండుగ వాతావరణాన్ని సృష్టించింది. కార్యక్రమం చివర్లో పాల్గొన్న అందరికీ ప్రసాదం పంపిణీ చేశారు.

## మున్నేరు వరద ప్రవాహానికి నిరాశ్రాయులు అయ్యిన శ్రీరామ్ ఫైనాన్స్ ఉద్యోగులకు బాసటగా నిలిచిన సంస్థ..

నిత్యావసర సామాగ్రి , ఎలక్ట్రానిక్ గృహోపకరణ వస్తువులు వితరణ...







**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 5( అక్షరంన్యూస్)**

ఖమ్మం : శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ పురోభివృద్ధికి మూల స్తంభాలైన ఉద్యోగులకు మున్నేరు వరద ప్రవాహనికి ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తిన సందర్భాలలో సంస్థ యాజమాన్యం వారిని తమ సొంత కుటుంబ సభ్యులుగా భావించి వారికి వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందించారు . శ్రీ రామ్ ఫైనాన్స్ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ జి నరసింహారావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలోని కొన్ని ప్రాంతాలలో సంభవించిన మున్నేరు వరద విపత్తుతో గృహపకరణాలను కోల్పోయిన 32 మంది ఉద్యోగులకు 16 లక్షల రూపాయలు విలువ గలిగిన వస్తువులను వైరా రోడ్ లోని
శ్రీ రామ్ ఫైనాన్స్ ఖమ్మం జోనల్ ఆఫీస్ నందు శనివారం అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఉద్యోగుల భద్రత తమ ప్రధాన బాధ్యత అని వివరించారు వరదల వల్ల తమ సంస్థ ఉద్యోగులు తీవ్ర కష్టనష్టాలు ఎదుర్కోవడం తమ సంస్థ యాజమాన్యాన్ని చాలా బాధించిందన్నారు . ఇటువంటి సందర్భాలలో ఆర్థిక సహాయం కంటే గృహోపకరణాలు ఇవ్వడమే సముచితమని యాజమాన్యం భావించిందని పేర్కొన్నారు . రిఫ్రిజిరేటర్ , టీవీ , గ్యాస్ పొయ్యి , రైస్ కుక్కర్ , కుర్చీలు , మిక్సీ , గ్రైండర్ వంటి నిత్య వినియోగ వస్తువులను సంస్థ యాజమాన్యం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం ఉద్యోగుల పట్ల సంస్థకు ఉన్న గౌరవాన్ని నిబద్ధతను తెలియజేస్తుందన్నారు . తమ ఉద్యోగులు కూడా నిరంతరం సంస్థ అభివృద్ధికి కోసం పనిచేయాలని సూచించారు . ఇతర సంస్థల వలే కాకుండా శ్రీరామ్ సంస్థ దేశవ్యాప్తంగా తమ శాఖలలో బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి పట్ల ఇదే రకమైన భావన కలిగి ఉందన్నారు . శ్రీ రామ్ ఫైనాన్స్ కుటుంబంలో సభ్యులుగా ఉన్న ప్రతి ఉద్యోగికి ఆర్థిక భరోసా కల్పించేందుకు సంస్థ యాజమాన్యం కట్టుబడి ఉందని తెలిపారు . వరద బాధితులకు సహాయం చేయాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు సంస్థ యాజమాన్యం ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయలను విరాళం ఇచ్చిందని చెప్పారు . ఈ కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు , అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ సురభి శేఖర్ , శ్రీనివాసరెడ్డి , జనరల్ మేనేజర్ వాసుదేవరావు , డీ జీ ఎమ్ సుధాకర్ , ఆర్ బీ రామారావు , జగన్ రెడ్డి , ఏ జీ ఎమ్ రాజ్ కుమార్ , ఇమాంపాషా , భక్తవత్సలరావు , శ్రీ నివాస్ , వీరశేఖర్ , జయ ప్రకాష్ , విజయ్ కుమార్ మరియు మేనేజర్స్ అండ్ సిబ్బంది పాల్గొన్నారు . సంస్థ ఉద్యోగులు హర్షతిరేఖం వ్యక్తం చేశారు .

## వెంకటస్వామి జయంతి సందర్భంగా పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 05(అక్షరం న్యూస్)**

ఓదెల గ్రామపంచాయతీ ఆవరణంలో తెలంగాణ ఉద్యమ సారథి కేంద్ర మాజీ మంత్రి పెద్దపల్లి మాజీ ఎంపీ స్వర్గీయ కాకా వెంకటస్వామి 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అల్లం సతీష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు అనంతరం పలువురు మాట్లాడుతూ స్వర్గీయ కాక వెంకటస్వామి జయంతిని జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని. కాకా వెంకటస్వామి సామాన్యుడి గుండెచప్పుడు కాక భారతదేశంలో ఒక కీర్తి కిరీటం ఆయన ఒక తెలంగాణ గుండె చప్పుడు ఆయన సామాన్యుని గుండెకాయ అని అన్నారు తెలంగాణ ఆత్మగౌరవం మాజీమంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వెంకటస్వామి దళిత నేతగా కాక అంచలంచలుగా దేశం గౌరవించే లోకనాయకుడుగా ఎదిగారు కాక పేదల కోసం భూ పోరాటం చేసి ఇంటి స్థలాలు ఇప్పించిన ఘనత కాక వెంకటస్వామి ది అందుకే ఆయనకు గుడిసెల వెంకటస్వామి అని ఒక బిరుదు కూడా రావడం జరిగింది. ఆ బిర్దే గుడిసెల వెంకటస్వామి అని అంటారు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నిర్వీర్యంగా తన తుది శ్వాస వరకు ఉద్యమాల ఊపిరిగా పోరాడిన యోధుడు నిజం పాలను ధిక్కరించి ధైర్యశాలి నిరుపేదలా పక్షాన నిలిచి కార్మిక శ్రమిక బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనుక్షణం పోరాడిన నాయకుడు వెంకటస్వామి నిస్వార్థమైన రాజకీయం చేసి ఎంతో మంది ప్రజల మనలను పొందాడని అన్నారు అంత గొప్ప వ్యక్తి కాకా వెంకటస్వామి అని అదేవిధంగా వెంకటస్వామికి పెద్దపల్లి నియోజకవర్గానికి ఎంతో అభినవ సంబంధం ఉందని ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేని అని అన్నారుకాకా వెంకటస్వామి జయంతిని అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ అల్లం సతీష్. గోపతి సదానందం గడిగొప్పుల సంతోష్ పలకల. సాగర్ రెడ్డి రాపల్లి రాజయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు

## నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 05/ అక్షరం న్యూస్ :**

చిన్న పిల్లల విద్యా పునాది వేసే కీలక పాత్ర పోషిస్తున్నారని నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డిలు అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ ఆదర్శకాలనీలో అంగన్వాడి కేంద్రంలో శనివారం నిర్వహించారు. విద్య, సమాజ సేవలో ఉపాధ్యాయుల అంకితభావాన్ని అంగన్వాడీ టీచర్లకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, క్లబ్ సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, సంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. 1966లో యునెస్కో, ఐఎల్ఓ సంయుక్తంగా ఈ దినోత్సవాన్ని ప్రకటించాయన్నారు. ఉపాధ్యాయుల హక్కులు, పోషణ, మరియు విద్యా నాణ్యతపై అవగాహన పెంచడం విద్యా వ్యవస్థలో ఉన్న సవాళ్లపై చర్చించడానికి అవకాశమిస్తుందన్నారు. అంగన్వాడీ టీచర్లు శోభరాణి, రాజేశ్వరి వెంటేశ్వరమ్మ, సునీత వరలక్ష్మి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ ఉపాధ్యాయులుగా, మేము పిల్లల ప్రారంభ అభివృద్ధి కోసం కష్టపడుతున్నామన్నారు. ఈ గౌరవం మమ్మల్ని ఇంకా ఎక్కువ నిబద్ధతతో మా కృషిని కొనసాగించడానికి ప్రేరేపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి పొదుపు సంఘం మాజీ అధ్యక్షులు కుడికల గణమ్మ, ఉపాధ్యక్షులు దాశపతి బిక్షపతి, నాయకులు దొంత రాజు, గంజీ రాజు, నరేష్ యాదవ్, సామల యాదయ్య, అశోక్, మహిళలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



# మండలంలో మరిన్ని గోదాములు నిర్మించుకుందాం : ఎమ్మెల్యే విజయ రమణారావు





ఓదెల /పెద్దపల్లి అక్టోబర్ 05(అక్షరం న్యూస్)

ఓదెల మండలం, పొత్కపల్లి గ్రామంలో శనివారం కోటి రూపాయలకు పైగా నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనం మరియు గోదాంను కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరి రవీందర్ రావు తో కలిసి ప్రారంభించారు ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు మరియు కరీంనగర్ కేడీసీసీ చైర్మన్ బ్యాంక్ కొండూరి రవీందర్ రావుకు ఘనంగా శాలువులతో సన్మానించారు ఈ సందర్భంగా గోదాం మరియు కేడీసీసీ బ్యాంకును ప్రారంభించారు అనంతరం చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి అధ్యక్షతతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారంగా ధాన్యం కొనుగోలు విషయంలో ఇలాంటి తరుగు లేకుండా రైతులకు న్యాయం జరిగేలా చేశానని ఇకముందు కూడా ఆవిధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు అదేవిధంగా ఎక్కడ లేని విధంగా మన మండలంలో ఉన్న సొసైటీ చాలా వెనకబడి ఉందని ఇంత వెనకపాటు తనం ఏ సొసైటీకి లేదని మరి సొసైటీని అభివృద్ధి చేసుకోవడంలో పాలకవర్గానికి సంబంధిత సీఈఓ బాధ్యత అని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత కూడా మీదేనని అదేవిధంగా ఇప్పుడు మీకు పని చేసే ఎమ్మెల్యే వచ్చాడని దేనికి భయపడవలసిన అవసరం లేదని అవసరమైతే నేను ముందుండి సొసైటీ కి ఎలాంటి సహాయ సహకారాలు కావాలో అందిస్తానని అన్నారు ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన రుణమాఫీ ఒక చరిత్రగా మిగిలిపోతుందని రుణమాఫీ కానీ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు గత ప్రభుత్వంలో ఇక్కడ ఒక ఎమ్మెల్యే అనేక రకాల వద్ద దోపిడీ ఇసుక దోపిడీ ఇక్కడ కొంతమందిని తాబేదారుల పెట్టుకొని అనేక దోపిడీ చేశాడని గుర్తు చేశారు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా పెద్దపల్లి నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవడం జరిగిందని ఇకముందు కూడా ఇసుక రవాణా కాకుండా తాను ముందు ఉంటానని అన్నారు . మండలంలోని ఓదెల, కొలనూరు, కనగర్తి, గుంపుల గ్రామాలలో గోదాముల నిర్మాణానికి తాను కృషి చేస్తానని. అట్టి నిర్మాణాలకు ఆయా గ్రామాల్లో వెంటనే ప్రభుత్వ భూమిని 10 గుంటలు 15 గుంటలు అయినా పరవాలేదని భూమిని గుర్తించాలని అది తాసిల్దార్ బాధ్యత అని అన్నారు తక్షణమే భూమిని గుర్తించాలని తాసిల్దార్లకు ఆదేశాలు ఇచ్చామని అదేవిధంగా రైతు సోదరులు కూడా ఒక బాధ్యతగా వరి ధాన్యం 12 మ్యాచ్.ర్ వచ్చేవరకు ఎవరు కూడా తొందరపడకూడదని మీరు తొందరపడడం వల్ల అది మన ప్రభుత్వానికి గాని నాకు గాని మిల్లర్ల దగ్గర తప్పు చేసిన వాళ్ళం అవుతామని దాన్ని గుర్తించి రైతులు తొందరపడద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, స్థానిక సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి గారు వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్యతో పాటు సింగల్ విండో సెక్రెటరీ అంజిరెడ్డి, తహసీల్దార్ యాకన్న ఎంపీడీవో తిరుపతి, మరియు ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సుల్తానాబాద్ మాజీ సింగల్ విండో పాలకవర్గంతో పాటు పలువురు పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 05/ అక్షరం న్యూస్ :

పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ప్రభుత్వం ఉదారంగా సాయం చేస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ వెల్లడించారు. శనివారం నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారుడు రవీందర్‌కు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ రూ.60 వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గం పరిధిలో ప్రజలకు అండగా ఉంటామన్నారు. పేద ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డా పరిష్కరిస్తామని తెలిపారు. ఇలాంటి ఆరోగ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తాము సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లేష్, ఎంపిటిసి వెంకటేష్, బ్యాగరీ విష్ణువర్ధన్, బక్కని సాయికుమార్, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే



ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 05(అక్షరం న్యూస్)

ఓదెల మండలం, పోత్కపల్లి గ్రామంలోని సింగిల్ విండో కేంద్రంలో శనివారం ఓదెల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 33 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 33,03,828 /- లక్షల రూపాయల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి యాకన్న. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట స్వామి జయంతి సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్లో పండ్ల పంపిణీ



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 05(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కొలనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వర్గీయ కాక వెంకటస్వామి జయంతి సందర్భంగా హాస్పటల్లో ఉన్న రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేసిన కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ నాయకుడు కాంగ్రెస్ పార్టీ కి ఒక దిక్సూచి లాంటి వ్యక్తి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతిని జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పలువురికి పండ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలంగాణ ఉద్యమ సారథి మాజీ మంత్రి స్వర్గీయ వెంకటస్వామి ఎంపీగా గెలిచి పెద్దపల్లి నియోజకవర్గానికి ఎనలేని సేవ చేశాడని కాక సేవలు మరువలేని అని అన్నారు కార్యక్రమంలో గుండేటి ఐలయ్య యాదవ్ సామశంకర్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## "సిద్ధంశెట్టికి" సేవా పురస్కారం .

ఖమ్మం/వైరా అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)

ఆధ్యాత్మిక, సేవా రంగాలలో చేసిన కృషికి గాను పూజ్య బాపూజీ 155 వ జయంతి సందర్భంగాశు క్రవారం హైదరాబాదులో ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆ.ర్కె కళా సాంస్కృతిక ఫౌండేషన్ వారిచే' శ్రీ బాలాజీ విశిష్ట సేవా" పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగాతెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు సిద్ధం శెట్టి నాగమణి, కొదుమూరి భద్రయ్య, కొంకిమళ్ళ మృత్యుంజయరావు, తేలు కుంట్ల ఓంకార్, ధనుంజయ, బిక్షమయ్య, చెడే జనార్ధన్ వెలంపల్లి వెంకట సుబ్బారావు, ప్రతాపని బ్రహ్మానందం, దేవరశెట్టి నాగ మురళి.. సోమా శశికాంత్. శశాంక్.. తదితరులు పురస్కార గ్రహీత సిద్ధంశెట్టి శ్రీకాంత్ ను అభినందించారు. భవిష్యత్తులో సేవారంగంలో ముందుండి మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.




## బిఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ దాడి అమానుషం



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 05(అక్షరం న్యూస్)

ఓదెల మండలం గుండ్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకులు దాడి చేసిన సంఘటన తెలుసుకొనిస్థానిక పోలీస్ స్టేషన్ చేరుకొని దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు వానిరికి ఫిర్యాదు చేసిన దాసరి ఉష ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక బిఆర్ఎస్ నాయకులు పై అనేకమైనటువంటి కక్ష సాధింపు చర్యలకు పాలపడుతున్నా రని అడ్డం వస్తే భౌతిక దాడులు చేయడం జరుగుతుందని ఇలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దురదృష్టకరమని సౌమ్య వ్యవస్థకు మంచిది కాద ని దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారుమా నాయకులను కాపాడుకోవడం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామనిఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గుండ్లపల్లి మాజీ సర్పంచ్ పులుగు తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ పాల రామారావు,ఆళ్ల రాజిరెడ్డి,ఆరెల్లి మొండయ్య గౌడ్,కర్కశంకర్ రెడ్డి,కొట్టే మహేందర్, నారాయణరెడ్డి,వెంకట్ రెడ్డి,సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మానసా దేవి అలంకారము తో భక్తులకు దర్శనం ఇచ్చిన వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు.



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)

ఖమ్మం గుట్టల బజారు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవ్యాలయము 48వ శరన్నవరాత్రోత్సవములో భాగంగా శనివారం శ్రీ మానసా దేవి అలంకారము తో వచ్చిన భక్తులకు దర్శనమిచ్చారు . సుప్రభాతసేవ గణపతి పూజ , మండపార్చనలు , అమ్మవారి ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకములు , అర్చన , నవగ్రహ జపములు , నవగ్రహ ఆరాధనలు , కోవెల సేవ , అమ్మవారికి కుంకుమార్చన , అవతార మూర్తి సహిత మూలమంత్రపూర్వక , అలంకార దేవతా హవనములు , నరఘోష శతృఘోష , పరిహారార్థం "మహాసుదర్శన హోమములు", సర్వాభివృద్ధికై "ఆదిత్యాది నవగ్రహ హవనములు" వంటి కార్యక్రమాలను నిర్వహించారు . ముఖ్యఅతిథిగా జడ్జి శ్రీ జి రాజగోపాల్ - విద్యులత దంపతులు పాల్గొన్నారు . వారిని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేళ్ళచెర్వు వెంకటేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి దేవత అనిల్ కుమార్ , కోశాధికారి కొత్తమాసు హేమసుందరరావు తదితరులు పాల్గొన్నారు .

## రైతులు లాభదాయక ఆయిల్ పామ్ పంట వేయాలి

### రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)

రఘునాథపాలెం: మండలంలోని రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలంలోని కోటపాడు, వి.ఆర్. బంజర, జి.కె. బంజర, పాపటపల్లి , చిమ్మపూడి గ్రామాల్లో మంత్రి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసారు.ఈ సందర్భంగా మంత్రి, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో జి.కె. బంజర గ్రామంలో రూ. 17 లక్షల అంచనాతో చేపట్టే 5 అంతర్గత సిసి రోడ్ల పనులకు, వి.ఆర్. బంజర గ్రామంలో రూ. 21 లక్షలతో చేపట్టే 4 అంతర్గత సీసీ రోడ్డు పనులకు, పాపటపల్లి గ్రామంలో రూ. 13.5 లక్షలతో చేపట్టే 10 అంతర్గత సీసీ రోడ్డు పనులకు, కోటపాడు గ్రామంలో రూ. 56 లక్షల 50 వేల వ్యయంతో చేపట్టిన 23 అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు, చిమ్మపూడి గ్రామంలో రూ. 90 లక్షలు వ్యయంతో చేపట్టిన 20 అంతర్గత సిసి రోడ్ నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. నిధుల ద్వారా రూ. 2 కోట్ల 85 లక్షల వ్యయంతో చేపట్టిన కోటపాడు నుంచి పాపటపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో, సరిగ్గా పూర్తి చేయాలని మంత్రి అన్నారు. మండలంలో స్థలం ఉండి, ఇండ్లు లేని పేదల జాబితా (గుడిసెలు, రేకుల ఇండ్లలో ఉన్న వారి) జాబితా ఫోటోలతో సహా తయారు చేయాలని, వివరాలను పంచాయతీ కార్యదర్శుల ద్వారా సేకరించాలని మంత్రి అన్నారు. ఖమ్మం నుంచి డోర్నకల్ వెళ్లే బస్సు బుగ బంజరా గ్రామం వయా వెళ్లే విధంగా చూడాలని ప్రజలు కోరారు. ఈ అంశాన్ని పరిశీలించి ప్రజల ప్రయోజనార్థం చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. పామాయిల్ సాగు చేసిన, మిర్చి పంట అంతర్ పంట కింద సాగు చేయవచ్చని, రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలని మంత్రి సూచించారు. 2 లక్షల పై రుణాలు ఉన్న రైతులకు కూడా త్వరలో షెడ్యూల్ ప్రకటించి రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని, రైతు భరోసా పథకం త్వరలో అమలు అవుతుందని మంత్రి తెలిపారు. పంటల బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, రైతుల తరపున పూర్తి స్థాయిలో భీమాను ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. రఘునాథపాలెం మండలం రైతులు పూర్తి స్థాయిలో ఆయిల్ పామ్ పంటలు వేయాలని, రాబోయే నెలలో ఎత్తిపోతల పథకం పెట్టి మండలంలోని అన్ని గ్రామాలకు సాగర్ నీళ్లు తీసుకు వచ్చే బాధ్యతను తాను తీసుకుంటానని, ధైర్యంగా రైతులంతా మొక్కలు వేయాలని, రైతులకు మంచి ఆదాయం వస్తుందని అన్నారు.

## కన్నుల పండుగగా ఎంజీఐటీలో బతుకమ్మ ఉత్సవాలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 05/ అక్షరం న్యూస్ :

బతుకమ్మ ఉత్సవాలు సంస్కృతి, సంప్రదాయాలను వ్యక్తపరుస్తాయని ఎంజీఐటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఆవరణలో తెలంగాణ రాష్ట్ర పూల పండుగ బతుకమ్మ నాలుగవ రోజు నిర్వహించారు. నానబియ్యం బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి, రంగు రంగుల పూలతో చేసిన బతుకమ్మ చుట్టూ సాంప్రదాయ దుస్తులను ధరించిన విద్యార్థినిలు, మహిళా అధ్యాపకులు చేరి బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు. పువ్వులనే సాక్షాత్తు గౌరీ దేవి రూపంగా భావించి తమ కోరికలను నెరవేర్చాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు నిర్వహించిన పోటీలో విజేతలకు ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే సుధాకర్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, ఆధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కస్తూరి సత్తయ్య, నర్సమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి నూతన వస్త్రాల అందజేత

### - అందించిన మణికొండ మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 05/ అక్షరం న్యూస్ :

కస్తూరి సత్తయ్య, నర్సమ్మ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ అన్నారు. శనివారం కస్తూరి నరేందర్ ఆధ్వర్యంలో విజయదశమి పండగకు మణికొండ మున్సిపాలిటీ సిబ్బంది 500 మందికి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతూ.. మున్సిపల్ సిబ్బందికి తమ వంతుగా సేవా కార్యక్రమాలను ఫౌండేషన్ తరపున నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కుమార్, వైస్ చైర్మన్ కే.నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కస్తూరి బాలరాజ్, కస్తూరి రాములు, కస్తూరి యాదయ్య, కస్తూరి సహదేవ్, కస్తూరి అంజయ్య, కుటుంబ సభ్యులు కౌన్సిలర్లు పురుషోత్తం, వందన, లావణ్య, మీనా, జ్యోతి, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెరుగు జితేందర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కస్తూరి సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేష్, ముత్యాలు, రవికాంత్, రాజు, నరేందర్, కిరణ్ పాల్గొనారు.

## వెంకట్‌స్వామి ఆశయ సాధన కోసం పని చేయాలని

### - మణికొండ మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 05/ అక్షరం న్యూస్ :

జీ.వెంకట్ స్వామి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని మణికొండ మున్సిపాలిటీ చైర్మెన్ కస్తూరి నరేందర్, కమిషనర్ ప్రదీప్‌కుమార్ లు అన్నారు. శనివారం జీ.వెంకట్ స్వామి జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు వెంకట్‌స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, డీఈ సాయి శివ, ఏఈఈ సంజయ్, టీపీఓ సంతోష్ సింగ్, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీ.వెంకటస్వామి అందించిన సేవలు మరువలేనివి

### - నార్సింగి మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 05/ అక్షరం న్యూస్ :

భారత పార్లమెంట్ సభ్యుడిగా జీ.వెంకట్‌స్వామి ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ తెలిపారు. నార్సింగి మున్సిపాలిటిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో జి.వెంకటస్వామి 95 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణ మోహన్ రెడ్డి, డీఈ. నరసింహ రాజు, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, ఆర్ ఐ అఖిల్, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో పారిశుద్ధ్య కార్మికులకు అండగా ఉంటాం

### - డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 05/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులకు అండగా ఉంటామని డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ గ్రామంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగ సందర్భంగా తన ఇంట్లో తన సొంత ఖర్చుతో చీరలు, డబ్బులను డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో మున్సిపల్ సిబ్బంది శ్రమిస్తారని అన్నారు. వారికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని వివరించారు.



# వాసవి డిగ్రీ కళాశాలలో.. బతుకమ్మ వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా,అక్టోబర్ 5 అక్షరం న్యూస్:**
మండలంలోని వాసవి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక రకాల పూలను తీసుకువచ్చి మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు బతుకమ్మలను తయారు చేశారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడి ఆటలు ఆడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జక్కుల కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగ సాంప్రదాయంగా వస్తున్న ఒక గొప్ప సాంస్కృతిని కొనియాడారు.బతుకమ్మలో తెలంగాణ పల్లె జీవితం కనిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆది ప్రసాద్ రావు, ప్రిన్సిపల్ జక్కుల కుమార స్వామి, అధ్యాపకులు కోమల,మేఘన,మానస, వెన్నెల, లావణ్య, అరవింద్,శ్రీనివాస్, కిరణ్, సతీష్ పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి అండగా



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 5 అక్షరం న్యూస్:**
వారంతా చిన్ననాటి స్నేహితులు కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన భూషణవేన లక్ష్మణ్ ఇటీవల నోటి క్యాన్సర్ తో మరణించినందున కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని 1999-20 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన తోటి స్నేహితులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి వంతు సేవా దృక్పథంతో 25 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది.ఇందులో కలువల శ్యామ్, జాలిగం రమేష్,శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# డిజిటల్ కార్డుల సర్వే పక్కాగా జరగాలి

## జిల్లా పంచాయతీ అధికారి స్వరూప



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), అక్టోబరు 05:**
అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం జారీ చేయనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం నిర్వహిస్తున్న సర్వే సంపూర్ణ స్థాయిలో పక్కాగా జరగాలని జిల్లా పంచాయతీ అధికారి స్వరూప అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి కుటుంబానికి బహుళ ప్రయోజనాలు చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం ఆయా కుటుంబాలకు సంబంధించిన పక్కా వివరాలు నమోదు చేసేందుకు గాను మండలంలోని మాదారం గ్రామంలో శనివారం మూడవ రోజు నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి స్వరూప పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమగ్ర స్థాయిలో సర్వే నిర్వహణను వంద శాతం పూర్తి చేయాలని సర్వే నిర్వహిస్తున్న అధికారులకు సూచించారు. సర్వే కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్లు, డిఎల్పీవో వెంకట రెడ్డి, ఆర్ ఐ లు సాయిబాబా, కిషోర్, పంచాయతీ కార్యదర్శి అంతగల కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉమ్మగొని సరిత, ఆరూరి సత్తెమ్మ,నిర్మల,మంగమ్మ, ఉమ్మగొని రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# రఘునాథపల్లి లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

## మహా అన్నప్రసాద వితరణ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), అక్టోబర్ 05:**
విజయ దశమి పర్వదినోత్సవంను పురస్కరించుకుని నిర్వహించే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం మూడవ రోజుకు చేరుకన్నాయి. మండల కేంద్రంలోని ఆర్య క్షత్రియ భవనం ముందు ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్-స్వప్న దంపతులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పూజారి పిండిప్రోలు శ్రీనివాస శర్మ, మండల కాంగ్రెస్ నాయక లు మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, గాదె రమేష్, పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవిందర్, చీమలపాటి శ్రీనివాస్, బుస్సారి భానుజీ, కోళ్ల సాయికుమార్ గౌడ్, రఘు, మదు, లక్ష్మణ్. లింగంపల్లి నర్సింగరావు, కిషనీ, కాంటేవాడ రమేష్ రోహిత్, కొంరెల్లి, రాజ్ కు మార్, పరుశరాములు. తోటకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రాజన్న ఆలయ గోశాలలో కోడెల మృతి...!

## గోశాలలో వేములవాడ పట్టణ బిజెపి నేతలు నిరసన





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 05 (అక్షరం న్యూస్):**
గోశాలలో గత రెండు మూడు రోజులుగా రాజన్నకు భక్తులు సమర్పించిన కోడెల మృత్యువాత పడటం పట్ల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంగత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా దేవాలయం విషయంలో అనేక రకమైన హామీలు ఇచ్చి గత నాలుగు నెలల క్రిందట ప్రభుత్వ పెద్దలు గోశాలను సుందరంగా తీర్చిదిద్దుతామని లక్షల రూపాయలు వెచ్చించి పూర్తిస్థాయిలో డ్రైనేజీ ,షెడ్లు ఏర్పాటు చేసి సుందరీకరణ చేస్తామని చెప్పి మీడియా ముఖంగా తెలిపారు.నాలుగు నెలలు గడిచిన కనీసం తట్టడు మన్ను ఎత్తని పరిస్థితులలో గోశాల నిర్వహణ కొనసాగుతోంది. వందల సంఖ్యలో గోవులు ఉన్నప్పుడు మృత్యువాత పడ్డ కోడెలు దానికి కారణం అధికమైన ఒత్తిడి అని చెప్పి తప్పించుకున్న అధికారులు.గతంలో మేము డిమాండ్ చేసినట్టు పూర్తిస్థాయి వెటర్నరీ డాక్టర్ లేకపోవడం, పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడం, సరైన దాన లేకపోవడం ,పచ్చి గడ్డి నిర్వహణలోపం, కోడెలపట్ల అపరిశుభ్ర వాతావరణం వీటివల్ల కోడలు మృత్యువాత పడుతున్నట్లు గమనించారు.కోట్లాది రూపాయలు కోడెల ద్వారా ఆదాయం సమకూర్చుకుంటున్నటువంటి రాష్ట్ర దేవాదాయ శాఖ భక్తులు ప్రీతిపాత్రంగా స్వామి వారికి సమర్పించిన కోడెలను నిర్లక్ష్యం చేయడానికి నిరసిస్తూ ఆందోళన చేపట్టిన తదనంతరం వెంటనే ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి వెంటనే శుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసి గోశాల షిఫ్లను నిర్మించి సరైన డ్రైనేజీ వ్యవస్థని తాగునీటి వ్యవస్థని గోవులకు మెరుగైన వైద్యాన్ని పౌష్టికాహారాన్ని అందించాలని డిమాండ్ చేస్తూ గోశాల నిర్వహణలో ప్రైవేట్ ఏజెన్సీ అయినా సురక్ష కానీ శాన్వి కంపెనీల పనితీరుపై విచారణ చేయాలని ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది దీనికి గాను దేవాలయ అధికారులు తగు సూచన సలహాలతో రెండు మూడు రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, పిన్నింటి హనుమాన్లు, అక్క పెల్లి వివేక్ రెడ్డి, రేగుల రాజ్ కుమార్ ,నామాల శేఖర్, మెరుగు లక్ష్మణ్, కోరెపు నరేష్, మామిళ్ళ లక్ష్మీరాజం, సగ్గు రాహుల్, రేగుల శ్రీకాంత్, మైలారం శ్రీనివాస్ అన్నం నరసయ్య, నాగుల మోక్షిత్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సందర్శించిన డి.హెచ్ : రవీందర్ నాయక్

## ఏజెన్సీ ప్రాంతాల్లో పేదలకు అందుతున్న వైద్యం పై సంతృప్తి వ్యక్తం చేసిన డిహెచ్

## భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను డి హెచ్ దృష్టికి తీసుకెళ్లిన ఆసుపత్రి సూపరింటెండెంట్





**భద్రాద్రి జిల్లా/ భద్రాచలం/ అక్టోబర్.05/ అక్షరం న్యూస్**
ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుతున్న వైద్యం పై సంతృప్తి వ్యక్తం చేసిన తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ డా.రవీందర్ నాయక్. భద్రాచలం రాముల వారిని దర్శించి ప్రత్యేక పూజల అనంతరం డీహెచ్ రవీంద్ర నాయక్ భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. అక్కడి వైద్యులు, సిబ్బంది పనితీరు, హాజరు శాతాన్ని పరీక్షించి పలు సూచనలు చేస్తూ.... వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను కలిసి ఆసుపత్రిలో అందుతున్న వైద్యం పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో గిరిజనులకు అందిస్తున్న వైద్యం పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యాన్ని ప్రజల చెంతకు చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు అందించాల్సిన బాధ్యత వైద్యులు ,సిబ్బంది పై ఉందని, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆసుపత్రుల్లో మందులు వాటి నిల్వల స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రులకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అత్యవసర వాహనాల అందుబాటులో ఉంచాలని, పిల్లలకు సమయంలో టీకాలు వేసే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. అసుపత్రికి కావాల్సిన వసతులు, సౌకర్యాల , అభివృద్ధి కార్యక్రమాలకు కావాల్సిన పనులపై నివేదిక అందజేయాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యుల, సిబ్బంది కొరత ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామ కృష్ణ డిహెచ్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి త్వరలో పూర్తి స్థాయి నియామకాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటానని పే ర్కొన్నారు. ఆయన వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. భాస్కర్ నాయక్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామ కృష్ణ, డిప్యూటీ డెమో ఫైజ్ మొహియుద్దీన్ ,డా. కళ్యాణ్, ఆసుపత్రి ఆర్. ఏం.ఓ తదితరులు పాల్గొన్నారు.

# డా.గడ్డం వెంకటస్వామి బాటలో నేటి యువత నడవాలి- డి.హెచ్. రవీందర్ నాయక్

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డా వెంకట స్వామి జయంతి వేడుకలు



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /అక్టోబర్.05/ అక్షరం న్యూస్**
పెదోళ్ళ జీవితంలో వెలుగులు నింపాలని కంకణం కట్టుకున్న మహా నేత గడ్డం వెంకట స్వామి అని తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా. రవీందర్ నాయక్ కొనియాడారు. డా.వెంకట స్వామి 95వ జయంతి నీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఘనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథగా హాజరైన డిహెచ్ గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకా రాజకీయ ప్రస్థానం ఒక భవన నిర్మాణ కర్మిక దశనుంచి ప్రారంభమైందని, కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు చేశారని,కార్మిక నేతగా, ఎంపీగా తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారనీ , కాకా అడుగుజాడల్లో నేటి యువత నడవాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్ నాయక్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుకృత, డాక్టర్ బాలాజీ ,డాక్టర్ మధువన్, డాక్టర్ కళ్యాణ్, డిప్యూటీ డెమోఎం. డి. ఫైజ్ మొహియుద్దీన్, సుదర్శన్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మంజీరా రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి అక్టోబర్ 4 అక్షరం ప్రతినిధి**
హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మంజీర రోడ్డు లో రూ. 4 కోట్ల 31 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే హఫీజ్పేట్ ఫ్లై ఓవర్ నుండి మై హోమ్ జ్యువెల్ వెనుక గేట్ వరకు గల మంజీర రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు ఆర్టీసీ కాలనీ నుండి జాతీయ రహదారి వరకు మురళీధర్ అసోసియేషన్ సీసీ రోడ్డు నిర్మాణం పనులకు డీసీ మోహన్ రెడ్డి , కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్, జిహెచ్ఎంసి అధికారుల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించడం జరిగినది, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు పున:ప్రారంభం..

### పరిశీలించిన తుంబూరు దయాకర్ రెడ్డి





**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)**

ఖమ్మం రూరల్ :మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు పున: ప్రారంభం అయ్యాయి. ఆ పనులను కొబ్బరికాయ కొట్టి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం పునః ప్రారంభించారు. అనంతరం పెండింగ్ పనులను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత బాధ్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధబాబు, డైరెక్టర్ పంతులు నాయక్, మద్ది మల్లా రెడ్డి, మౌలానా, మద్ది కిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కె.వి. చారి, తమ్మినేని నవీన్, అంబటి సుబ్బారావు, నల్లపునేని కౌశిక్, గురునారాయణ, అంజయ్య, బాణోతు కిశోర్ నాయక్, ఆరెంపుల రామయ్య, బాణోతు హరి, వెంకట నారాయణ, గుడిచుట్టు వెంకన్న తదితరులున్నారు. తదనంతరం వార్తా కార్యాలయ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్స్ దుకాణాన్ని ప్రారంభించారు. ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జివిమాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా వేంకట స్వామి ( కాక ) జయంతి వేడుకలు




**జ్యోతి నగర్ అక్టోబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని లోని జనక్ భవన్ యందు ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో శనివారం మాజీ కేంద్రమంత్రి గడ్డం వేంకట స్వామి ( కాక ) జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ . దేశ సేవకు అంకితమైన రాజనీతిజ్ఞుడు శ్రీ కె. వెంకటస్వామి అని. కార్మికులు కాకా అని ముద్దుగా పిలుచుకునే వారని , అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి, ముఖ్యంగా కేంద్ర కార్మిక, జౌళి, గనుల శాఖ మంత్రిగా ఆయన చేసిన కృషి మనకు స్ఫూర్తి అని. కాంగ్రెస్ పార్టీ కి అత్యంత నమ్మకమైన వ్యక్తి గా ఆయన పని చేశారని , కార్మికుల మూడవ హక్కు అయిన కాంట్రిబ్యూట్ పెన్షన్ అమలు కోసం కృషి చేశారని . వారు కార్మికులకు చేసిన సేవలకు గాను సింగరేణి వ్యాప్తంగా వారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారని తెలియచేశారు.ఆర్ జె1 వైస్ సదానందం అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి , సెంట్రల్ సీనియర్ వైస్ ధర్మపురి గారు , జనరల్ సెక్రెటరీ లక్ష్మీపతి గౌడ్ , సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్ , జిల్లా అధ్యక్షులు దాస్ , సెంట్రల్ డెప్యూటీ జనరల్ సెక్రెటరీ టైసన్ శ్రీనివాస్ , సెంట్రల్ నాయకులు గడ్డం కృష్ణ , బత్తుల పోచయ్య , బేబీ శ్రీను , బ్రాంచ్ నాయకులు శ్రీనివాస్ , అన్వేష్ , నాయిం , ఆంజనేయులు , పుట్ట రమేష్ , అల్లావుద్దీన్ , వెంకటేష్ , కుశనపల్లి శంకర్ , కుమార్ , బుచ్చయ్య , రమేష్ , రాజశేఖర్ , సుధాకర్ తదితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూకల నరేష్ రెడ్డి మృతి పట్ల .. మాజీ ఎంపీ నామ విచారం..

### నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన మంచి మిత్రుడిని కోల్పోయాను ..మాజీ ఎంపీ నామ

### 17వ లోక్ సభ ఎన్నికల్లో తన విజయానికి నూకల నరేష్ రెడ్డి సహకారం మరువలేనిది.. మాజీ ఎంపీ నామ







**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)**

సీనియర్ రాజకీయ నాయకులు, మరిపెడ మండలం పురుషోత్తమయ గూడెం గ్రామానికి చెందిన నూకల నరేష్ రెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. నూకల నరేష్ రెడ్డి కుటుంబంతో ఎప్పటి నుంచో సత్సంబంధాలు ఉన్నాయని, నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన ఒక మంచి మిత్రుడిని కోల్పోయానని నామ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ పార్టీలో చేరి, పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారని, 17వ లోక్ సభ ఎన్నికల్లో తన విజయానికి నూకల నరేష్ రెడ్డి అహర్నిశలు కృషి చేశారని, వారు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఆయన ప్రజల సంక్షేమానికి ఎంతో తోడ్పాటును అందించారని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# అధికారం ఉన్న లేకపోయినా ప్రభుత్వాలపై ప్రభావం చూపిన వ్యక్తి కాక



### హైదరాబాదులో పేదలకు పెద్దదిక్కుగా వెంకటస్వామి నిలిచారు ..

### కాకా వెంకటస్వామి జయంతి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)**

అధికారంలో ఉన్న లేకపోయినా ప్రభుత్వాలపై ప్రభావాన్ని చూపిన గొప్ప వ్యక్తి గడ్డం వెంకటస్వామి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం రవీంద్ర భారతిలో జరిగిన గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకల్లో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. 2009లో తాను ఎమ్మెల్యేగా, చీఫ్ విప్ గా ఉన్నప్పుడు అసెంబ్లీలో నాటి సీఎం దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి కొన్ని కీలక చట్టాలు చేయాల్సి వచ్చింది. ఆ చట్టాలకు సంబంధించి ఆయన అభిప్రాయం, సమాచారం, ప్రభావాన్ని ఇతర సమాచారాన్ని ఆయన వద్ద తెలుసుకొని రావాలని సీఎం రాజశేఖర్ రెడ్డి నన్ను ప్రత్యేకంగా కాకా దగ్గరకు పంపారు. వైయస్ కోరిక మేరకు కాకా వద్దకు వెళ్లి పూర్తి సమాచారం తీసుకొని వచ్చి రాజశేఖర్ రెడ్డితో పంచుకున్నాను. ఆ తర్వాత నాడు అసెంబ్లీలో బిల్లులు ఆమోదం పొందాయి అని కాకాతో తనకు ఉన్న అనుబంధాన్ని డిప్యూటీ సీఎం సభలో వివరించారు. హైదరాబాదులో ఎవరికైనా ఇబ్బంది ఉంటే చెప్పుకోవడానికి వెంకటస్వామి పెద్దదిక్కుగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. అధికారంలో ఉన్న లేకపోయినా తన వద్దకు వచ్చిన వారి కోసం అధికారులతో మాట్లాడి పనులు చేసి పంపేవారని తెలిపారు. హైదరాబాదులో బతకడానికి వచ్చిన వారికి గుడిసెలు వేయించి గడ్డం వెంకటస్వామి గుడిసెల వెంకటస్వామిగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్ లో చిన్న కార్యకర్తగా ప్రారంభమై రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా వెంకటస్వామి పని చేశారని, స్వాతంత్రం సిద్ధించిన తర్వాత కేంద్ర మంత్రిగా ఈ దేశంలో అనేక సామాజిక కార్యక్రమాలను రూపొందించారని తెలిపారు. కేంద్రంలో జౌళి శాఖ మంత్రిగా, రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఈ సమాజానికి ఏ మేలు, మార్పు చేయవచ్చు కూలంకషంగా అందరితో చర్చించి సామాజిక మార్పులకు పునాదులు వేసి మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాలయం స్థాపించి సమాజంలోని అనేకమంది నిరుపేదలకు విద్యను అందించి, విద్యా వ్యాప్తికి కృషి చేశారని ఆయన సేవలను అభినందించారు. 1983 తర్వాత ఈ రాష్ట్రంలో దళిత వర్గాలు ఇబ్బందులకు గురయ్యాయి.. పదిరి కుప్పం, నీరుకొండ వంటి సంఘటనలు జరిగినప్పుడు బాధితులకు అండగా నిలబడిన గొప్ప తాత్వికవేత్త వెంకటస్వామి అని కొనియాడారు. బలమైన లక్ష్యాలు ఉంటే పేదరికం, కులం అనేవి అడ్డంకులు కావని కాకా వెంకటస్వామి నిరూపించారని, మనందరికీ స్ఫూర్తిగా నిలిచారని అన్నారు.

# ఎంపీ రఘురాం రెడ్డి కన్నీటి పర్యంతం..



### బావమరిది నూకల నరేష్ రెడ్డి మృతదేహాన్ని చూసి తట్టుకోలేకపోయిన రామసహాయం..

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)**

మరిపెడ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి మృతదేహాన్ని చూసి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కన్నీటి పర్యంతం అయ్యారు. స్వయానా బావమరిది కావడంతో ఆయన మృతిని తట్టుకోలేక పోయారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెంలో నరేష్ రెడ్డి మృతదేహానికి ఎంపీ నివాళులు అర్పించారు. ఆర్ఆర్ఆర్ తో పాటు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నరేష్ రెడ్డి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు.

# ఖమ్మంలో నిమ్స్ తరహాలో హాస్పిటల్ ఏర్పాటు చేయాలి ...

### సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

### ఉచిత మెడికల్ క్యాంపుకు యువ డాక్టర్ల సహకారం ఎల్లప్పుడూ వుంటుంది..

### ఇండస్ హాస్పిటల్స్ డాక్టర్ అల్లంపాటి రమేష్ రెడ్డి...





**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)**

మూడు రాష్ట్రాల నుంచి ఆరోగ్య చికిత్సలు కోసం వేలాదిమంది పేదలు ఖమ్మం వస్తుంటారని, వారికి మెరుగైన వైద్యం కోసం నగరంలో హైదరాబాద్ నిమ్స్ తరహాలో నూతన హాస్పిటల్ నిర్మించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బివికె కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మంచికంటి హాల్ లో శనివారం జరిగిన ఉచిత మెడికల్ క్యాంపుకు వందలాది మంది పేషెంట్లు వచ్చారు. బిపి, షుగర్, చెవి ముక్కుగొంతు, పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ప్రముఖ ఇండస్ హాస్పిటల్స్ డాక్టర్లు అల్లంపాటి రమేష్ రెడ్డి, దినేష్ కుమార్ రెడ్డి, గుర్రం వినీల్, మెడికల్ క్యాంపు రెగ్యులర్ డాక్టర్లు రావిళ్ళ రంజిత్, కొల్లి అనుదీప్, పిల్లలమర్రి సుబ్బారావు, జెట్ల రంగారావు, వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు , మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి నెల నెలా మెడికల్ క్యాంపు నిర్వహించడం నమ్మకమైన, నాణ్యతకు చిరునామాగా ఈ మెడికల్ క్యాంపు మారింది అని కొనియాడారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పోస్ట్ లు చాలా ఖాళీగా వున్నాయని, గుండె పరీక్షలు నిర్వహణకు రెగ్యులర్ డాక్టర్లు ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల రోగాలకు సిబ్బందిని, డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా విష జర్వలు పెరిగాయని, జిల్లా మంత్రులు, అధికారులు కేవలం మాటలకే పరిమితం కాకుండా తగిన వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆరోగ్య రంగంలో నూతన ఆవిష్కరణలు వేగంగా అభివృద్ధి చెందాయి అని ఈ నేపథ్యంలో నిమ్స్ తరహాలో హాస్పటల్ ను ఖమ్మంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, మారిన ఆహారపు అలవాట్లు, బిజీ జీవనశైలితో ఎన్నో వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో మరింతగా ఆధునిక వైద్య సౌకర్యాలు ఈ మెడికల్ క్యాంపులో కల్పిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ , వై శ్రీనివాసరావు, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు పి ఝాన్సీ, శివనారాయణ, వాసిరెడ్డి వీరభద్రం, నాగేశ్వరరావు , గుమ్మడి బిక్షం, పి వాసు, పి కృష్ణారావు,టి వెంకట్రావు , వి మోహన్ పాల్గొన్నారు.

## కాకా వల్లనే నేనుఈస్థాయిలోఉన్నా-ప్రభుత్వ విప్ అడ్లూరి



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**
మాజీ కేంద్ర మంత్రి కీ.శే గడ్డం వెంకట స్వామి జయంతి సందర్భంగా వెల్గటూర్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కాకా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగానివాళు లర్పించారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద ప్రజలకు అండగా ఉండి అట్టడుగు వర్గాల ప్రజల ఉన్నతికి నిరంతరం పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి కాకా అని,ఆనాటి తెలంగాణ తొలి ఉద్యమంల్లో బుల్లెట్ గాయాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రం కోసం గొంతు విప్పిన మహనీయుడనీ,సోనియా గాంధీ ని ఒప్పించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రకటనలో ప్రముఖ పాత్ర వహించడం జరిగిందని,సింగరేణి నష్టాల్లో ఉందని దాన్ని మూసివేయడానికి ప్రయత్నిస్తుంటే కేంద్రంతో మాట్లాడి దానికి అవసరమైన నిధులను విడుదల చేయించి సింగరేణి కార్మికులకు ఆదుకున్న గొప్ప వ్యక్తి అని,నేను ధర్మారం జెడ్పిటిసిగా నాకు అవకాశం ఇచ్చి ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కాకా ,జీవన్ రెడ్డిలఆశీర్వాదంతోనేనని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది
## దిగ్విజయంగా 100వ శనివారం అన్నదాన కార్యక్రమం
### హెూప్ ఫౌండేషన్ చైర్మన్ ను అభినందించిన పీఏసీ చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి అక్టోబర్ 5 అక్షరం ప్రతినిధి**
హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ లో హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన 100 వ వారం అన్నదానం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలకు అన్నప్రసాదాలు వడ్డించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని, అన్ని దానంల కన్నా అన్నదానం గొప్పది అని ,పేద వాడి ఆకలి తీర్చే గొప్ప యజ్ఞం అని, ప్రతి శనివారం అన్నదానం నిర్వహించడం గొప్ప విషయం అని ఈ శనివారం దిగ్విజయంగా 100 వ వారం పూర్తి చేసుకోవడం చాలా గొప్ప విషయం అని , ఈ సందర్భంగా కొండ విజయ్ కుమార్ ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని తెలియచేసారు. హెూప్ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నారు అని, చలివేంద్రాలు ఏర్పాటు, మట్టి వినాయకుల పంపిణీ, పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం స్కాలర్ షిప్ లు పంపిణీ, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ, పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ వంటి అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని కొండ విజయ్ గొప్ప మనసు గల మనిషి అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ గౌడ్, రఘునాథ్ రెడ్డి ,జనార్దన్ రెడ్డి, కరుణాకర్ గౌడ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, అక్తర్ ,నాయి నేనీ చంద్రకాంత్ రావు, ప్రసాద్, అక్బర్ ఖాన్, వెంకటేష్ గౌడ్, యాదగిరి, నరేందర్ బల్లా ,వెంకట్ రెడ్డి, సుదేశ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ గా నమోదు చేసుకోండి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) అక్టోబర్ 05 :**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా పేరు నమోదుచేసుకోవాలని తహసీల్దార్ ఎండీ మోహిస్సిన్ ముజ్జబా అన్నారు. శనివారం కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు సెంటర్ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్సీ ఓటరుగా ఆన్లైన్ లేదా మాన్యువల్ గా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. మండలంలోని వెల్ది ఉన్నత పాఠశాల, ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్ కార్యాలయాల్లోని మూడు కేంద్రాలలో ఓటరు నమోదు సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. మూడు సెంటర్లకు రిసీవింగ్ అధికారిగా సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ ను నియమించనట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ శంకర్, ఎంఆర్ఐ శరత్ చంద్ర, ఆర్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు

## డ్రోన్ సహాయంతో వ్యవసాయ విప్లవం
### దేశంలో రైతే రాజు, రైతు క్షేమంగా ఉంటేనే రాజ్యం క్షేమంగా ఉంటుంది





**జ్యోతి నగర్ అక్టోబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
అంతర్గాం మండలం బ్రహ్మనపల్లి గ్రామంలో శుక్రవారం డ్రోన్ తో వ్యవసాయ మందు పిచికారి పై ఐ.ఐ.టి విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. డ్రోన్ సహాయంతో మందుల పిచికారిని ఆయన స్వయంగా పరిశీలించారు. పంట పొలాల్లో మందులు వాడడానికి డ్రోన్లను ఉపయోగించడానికి 'బ్లూ బోట్ రోబోటిక్స్' నూతన కంపెనీ వారి చే రైతుల పై, వ్యవసాయం పై ఉన్న మక్కువతో రైతులకు శ్రమ తగ్గించాలనేది తన ఆలోచన అని రైతులకు ఇలాంటి ఆధునిక పరికరాలను వాడడం వలన ఖర్చు, శ్రమ రెండు తగ్గుతాయనీ ఎమ్మెల్యే అన్నారు. ప్రస్తుతం చదువుకున్న రైతులు వ్యవసాయం చేస్తున్నందున వారు ఆధునిక పద్ధతులను వినియోగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

### సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) అక్టోబర్05 :**
ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు. శనివారం మండలంలో ని ఇబ్రహీంపూర్ గ్రామంలో గ్రామ శాఖ మహాసభ జరిగింది మహాసభకు సూచికగా ముందుగా పార్టీ సీనియర్ నాయకులు పండగ ఆంజనేయులు సిపిఎం జెండా ఆవిష్కరించడం జరిగింది అనంతరం జరిగిన మహాసభలో శివార్ల చిన్న అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహేందర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం తన నియంతృత్వ పాలన కొనసాగిస్తుందని దేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపదను కొల్లగొట్టి అంబాని ఆదాని లకు దోచిపెట్టి ప్రజలపై భారాలు వేస్తున్నారని ఆయన మండిపడ్డారు, మూడోసారి అధికారంలోకి వచ్చిన ఒక్కసారి కూడా ప్రజలపై పడే భారాలను తగ్గించే ప్రయత్నం చేయకపోవడం దారుణం అన్నారు,రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి కనపడటం లేదన్నారు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ముఖ్యమైన గ్యారెంటీలు రైతు రుణమాఫీ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఆ రుణమాఫీ విషయంలో అందరికీ రుణమాఫీ కాలేదని రుణమాఫీ చేసే విషయంలో ప్రభుత్వం అనేక కోర్రీలు పెడుతున్నారని రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు, ఆరు గ్యారెంటీలను ఎలాంటి షరతులు లేకుండా అందరికీ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్నా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు, ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదు అన్నారు, ఈ సమావేశంలో గ్యార నర్సింగరావు, సజ్జన రమ, గ్యార శారద, పర్రె సరూప, గ్యార లక్ష్మి, మల్కాపురం ఉమారాణి, పండుగ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు?.

# ఎమ్మెల్యే కు తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులు

### ప్రభుత్వ కార్యక్రమాలా...మీ పార్టీ కార్యక్రమాలా...?

### పార్టీ నాయకులను వేదికలపై కుర్చోబెడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి :యెర్రా కామేష్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.05/ అక్షరం /కలెక్టరేట్ న్యూస్:**
సుజాతనగర్ మండలం సింగభూపాలెంలో శుక్రవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రభుత్వ అధికారిక చేప పిల్లలను చెరువులో వదిలే కార్యక్రమంలో వేదికల మీద కూర్చున్న సీపీఐ, కాంగ్రెస్ నాయకులపై మరియు వారికి సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పార్టీ శ్రేణులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి (ఏఓ) రమాదేవి కి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ శాసనసభ్యుడు గెలిచినా వారికి షాడోగా వ్యవహరించిన వారిని ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉంచేవారని, ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు సంబంధిత వేదికల మీద ఉండేవారని కానీ అందుకు విరుద్ధంగా సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా మరియు కాంగ్రెస్ నాయకులను వేదికల మీద కూర్చోబెట్టడం సరైంది కాదన్నారు. కొంతమంది అధికారులు ఎంఎల్ఏకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, అటువంటి అధికారులపై కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఆధారాలతో సహా చాలా సార్లు ఫిర్యాదులు చేయడం జరిగిందని, అదికారులు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని లేనియెడల న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కొళ్లపూడి ప్రవీణ్ కుమార్, కాకటి హుస్సేన్, చెనిగరపు నిరంజన్ కుమార్, బత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మునిసిపల్ చైర్మన్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్5/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డిమునిసిపల్ నూత న చైర్మన్ గా ఎన్నికైన పద్మ శ్రీకాంత్ పాలక వర్గ సభ్యులుఎమ్మెల్యే మదన్ మోహన్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు శనివారం ఉ దయం హైదరాబాదులోనిఆయన నివాస గృహానికి వెళ్లి మునిసిపల్ చైర్మన్ ఎన్నిక లో కీలక పాత్ర వహించినందుకుఆయనకు ప్రత్యేకధన్యవాదాలు తెలిపారుపూర్తిస్థాయి లో సహకరించిన ఎమ్మెల్యేకు రుణపడి ఉం టామని తమ పదవీకాలంలోప్రజా సమస్య లపై పూర్తిస్థాయిలో నిరంతర కృషి చేస్తామ ని హామీ ఇచ్చారు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లో అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులతో పాటు పలువార్డుల కాలనీలలో నెలకొని ఉ న్న సమస్యలను వివరిస్తూ వాటి పరిష్కా రానికి కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరారు మునిసిపల్ నిధుల కొరతతో అనేక ఇబ్బం దులు ఎదురవుతున్నాయని తాత్కాలిక ని ధులను మంజూరు చేయించి మునిసిపల్ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎ ల్లారెడ్డి అభివృద్ధికి తాను నిరంతరం పాటు పడతానని పట్టణంలో నెలకొనిఉన్న సమ స్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని విడతల వారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు అసంపూర్తిగా మి గిలి ఉన్న నూతనబస్టాండ్ ఇంటిగ్రేటెడ్ మా ర్కెట్ నిర్మాణపనులను త్వరలోనే పూర్తి చే సి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తె లిపారు పేద ప్రజల కోసంనిర్మించిన డబుల్ బెడ్ రూమ్ పనులను కూడాపూర్తిచేసిఅర్హు లైనపేదలకుదసరాపండగకానుకగా అందిం చడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్ర మంలోమునిసిపల్ కౌన్సిలర్ నీలకంఠంకాం నేను గ్రెస్ పార్టీ నాయకుడు నునుగొండ శ్రీని వాస్ విద్యాసాగర్ తిరుపతి పోచయ్య తది తరులు పాల్గొన్నారు

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో కాక జన్మదిన వేడుకలు



**జ్యోతి నగర్ అక్టోబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
కేంద్ర మాజీ మంత్రివర్యులు గడ్డం వెంకట స్వామి జయంతి పురస్కరించుకొని రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ , రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ముస్తాఫా , దొంత శ్రీనివాస్ , కొమ్ము వేణుగోపాల్ , శంకర్ నాయక్ , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , సలీం , నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ రామన్ , సెక్రెటరీ రాజు , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా సి ఓ ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 05 (అక్షరం న్యూస్)**
ఓదెల మండల తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ నేత మాజీ కేంద్రమంత్రి మాజీ పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు దిగవంత గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ బి యాకన్న. కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం కీర్తి కిరీటం ఆయన తెలంగాణ గుండె చప్పుడు ఆయన సామాన్యుడి గుండెకాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి యాకన్న. డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ వెంకటేశ్వర్లు అనిల్ కుమార్ రామ్మూర్తి. మల్లేశం రజిత మౌనిక రాజేశ్వరి చంద్రకళ వినయ్ నరసింహులు హైదర్ రాజం రాజయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు

## మైనార్టీ సంక్షేమంలో ముందుంటాను -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌లి



**జ్యోతి నగర్ అక్టోబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
మైనార్టీలకు న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయిలో ఓటు వేశారు ఆ నమ్మకం నిలబెట్టుకుంటుంది కాంగ్రెస్ పార్టీ అని రాబగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ అన్నారు.లిమైనార్టీలకు న్యాయం జరుగుతుందంటే కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని స్పష్టం చేశారు.ాశనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు లికాజా నజీముద్దీన్‌లి ఆధ్వర్యంలో మైనార్టీ పెద్దలతో ముఖ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలో కి రాగానే మొదటి బడ్జెట్ సమావేశంలో రాష్ట్రంలో మైనార్టీ సంక్షేమాల కోసం 3003 కోట్లు కేటాయింపు చేయడం జరిగింది. ఇది మైనార్టీ ప్రజలు గర్వపడే విషయం.మన రామగుండంలో మైనార్టీ సంబంధించిన అభివృద్ధి పనులు లో నేను ముందుంటానని ఎలాంటి అభివృద్ధి అయినా నేను తోడుగా ఉంటానని అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేస్తాను మరియు మైనార్టీ ప్రజల కోసం షాది ఖానా గత 20 సంవత్సరాల నుండి పూర్తి కానీ దానిని అతి త్వరలో పూర్తిచేసి మైనార్టీలకు అందుబాటులో ఉండేలా చేస్తానని హామీ ఇచ్చారు.మైనార్టీ పెద్దలతో రామగుండం అభివృద్ధి లో మీరు కూడా భాగస్వామ్యం కావాలని కోరడం జరిగింది మైనార్టీలకు ఏ సమస్య ఉన్న అన్నలాగా తోడు ఉంటానని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులైన తేవడానికి సిద్ధంగా ఉన్నానని మైనార్టీ పేద నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తాను మరియు సబ్సిడీ లోన్స్ కూడా వచ్చేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగంది.

# బొల్లారం గ్రామంలో డిజిటల్ ఫ్యామిలీ సర్వే....!

### పరిశీలనలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ – 5 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామంలో శనివారం రోజున డిజిటల్ ఫ్యామిలీ సర్వేలో భాగంగా అన్ని కుటుంబాల వివరాలు పక్కాగా సేకరించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. డిజిటల్ ఫ్యామిలీ సర్వే పైలట్ ప్రాజెక్టులో భాగంగా బొల్లారం గ్రామంలో కొనసాగుతున్న సర్వేను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది చేస్తున్న సర్వే, తీసుకుంటున్న పత్రాలు పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. డిజిటల్ ఫ్యామిలీ సర్వేలో భాగంగా ప్రతి కుటుంబానికి సంబంధించిన జనన, మరణ వివరాలు, ఫోటోలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక్కడ వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగకండి.. సమర్థుడికి పట్టం కట్టండి....!

### బిపట్టణ ఆర్య వైశ్య సంఘము మాజీ అధ్యక్షులు తాటికొండ రాంబాబు.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ – 05 (అక్షరం న్యూస్):**



వేములవాడ పట్టణ ఆర్య వైశ్య సోదరి సోదరిమణులు ఆదివారం జరిగే ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సమర్థుడైన వారిని మాత్రమే ఎన్నుకోవాలని వేములవాడ పట్టణ మాజీ అధ్యక్షులు తాటికొండ రాంబాబు అన్నారు . ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. వేములవాడ పట్టణంలో జరగబోయే పట్టణ సంఘం ఎలక్షన్ లో నిలబడపోయే అభ్యర్థులు ఇచ్చే బహుమతులు తీసుకోకండి... ఇది మన ఆర్య వైశ్య జాతికి చెడు సంకేతం...పని చేసే నాయకుడికి ఓటు వేయండి.. ఓటు వేసే ముందు అతను సమర్థుడా ? అసమర్థుడా ? అని ఆలోచించండి.. మన పట్టణ ఆర్యవైశ్యులలో బీదవారు ఉన్నారు.. సహాయం చేస్తాడా చేయడా అని ఆలోచించండి.. మనం ఇతరులకు సహాయం ,బహుమతులు ఇచ్చే వాళ్ళమే కానీ తీసుకునే వాళ్ళం కాదు.. దయచేసి ప్రలోబాలకు లొంగకండి..మరొమారు అందరికి మంచి అభ్యర్థిని ఎన్నుకుందాం మన పట్టణ ఆర్య వైశ్య సంఘాన్ని రాష్ట్రంలో ఉత్తమ పట్టణ సంఘంగా తీర్చిదిద్దుకుందాం.. గెలిచిన అభ్యర్థి ద్వార మరియు పట్టణ ఆర్య వైశ్యుల సమక్షంలో సమావేశం పెట్టి మన పట్టణ ఆర్య వైశ్య సంఘ భవనాన్ని ఒక సంవత్సర లో నిర్మించుకుందాం.నిలబడిన అభ్యర్థులు గెలిచినా ఓడిన వేములవాడ పట్టణ ఆర్య వైశ్య సంఘాన్ని అందరు కలిసి అభివృద్ధి పదం లో నడిపించు కుందాము. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలి.

# మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### జి.వెంకట స్వామి జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్–05 అక్షరం న్యూస్‌బీ**

మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన (కాక) జి.వెంకట స్వామి జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, మారు మూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు కాకా వెంకట స్వామి జీవితంలో అనేక పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేశారని, అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు.కాకా వెంకట్ స్వామి అందించిన స్ఫూర్తితో మనందరం పని చేయాలని, విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. లిఅదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్లి" మాట్లాడుతూ, మన ప్రాంతంలోని పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించిన కాకా వెంకట స్వామి పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగాణ సమాజం పడే బాధలను అర్థం చేసుకున్నారని, ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు. కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో 'కాక' జయంతి వేడుకలు




**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 05 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మాజీ పార్లమెంటు నేత కీశే,,గడ్డం వెంకటస్వామి 95 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కౌన్సిలర్లు ఎరుకల కల్పన రమేష్ షాహీధ సబీర్ ఖాన్ తాడూరి పుష్పకళ శ్రీమాన్ తూముల శుభాష్ మేనేజర్ శివప్రసాద్ టీపీఓ శ్రీహరి టిపిఎస్ వినయ్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్ళస్థలాల దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను మభ్య పెట్టొద్దు

### ...డబ్ల్యూజెఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్

**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 5 అక్షరం న్యూస్‌బీ**



జర్నలిస్టుల నివేశన స్థలాల బాధ్యత తమదే అన్నట్టుగా, ఒక జర్నలిస్టు యూనియన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (%ఔజీ×%) రాష్ట్ర శాఖ ఖండించింది. జర్నలిస్టులను మభ్యపెట్టి, పక్కదారి పట్టించేందుకు ఆ యూనియన్ చేస్తున్న చర్యలను %ఔజీ×% తీవ్రంగా వ్యతిరేకించింది. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో హనుమకొండలోని రెండు జర్నలిస్టు సొసైటీలకు ప్రభుత్వం కేటాయించిన 17 ఎకరాల స్థలాన్ని పంపిణీ చేయడంలో దశాబ్దాలుగా విఫలమైన యూనియన్ ప్రస్తుతం తామేదో ఉద్ధరిస్తామన్న ధోరణిలో జర్నలిస్టుల మధ్య అగ్గి రాజేసి చలి మంటలు కాల్చుకునే ప్రయత్నం చేస్తున్నదని డబ్ల్యూజెఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఖమ్మంలోని జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని ఇప్పటికీ వారికి అందజేయించడంలో జర్నలిస్టు ఉద్యమంలో దశాబ్దాల పెత్తనం తమదే అని చెప్పుకుంటున్న యూనియన్ వైఫల్యం చెందిందని అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో అర్హులను పక్కనపెట్టి అనర్హులకు నివేషన స్థలాలు కేటాయిస్తే, జరిగిన తప్పులపై కనీసం నోరు మెదపని జిల్లా, రాష్ట్ర నాయకుల ఫలితంగా కొందరు జర్నలిస్టులు హైకోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి రావడం, సంబంధిత వ్యవహారంపై స్టే విధించడం సదరు యూనియన్ నాయకుల పాపాల ఫలితమే అని ఆయన విమర్శించారు. సంబంధిత యూనియన్ చేస్తున్న అనధికారిక కార్యకలాపాలకు మీడియా అకాడమీ ఛైర్మన్ మద్దతు ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల స్థలాల దరఖాస్తుల పేరుతో ఒక సంఘం నాయకులు జర్నలిస్టులను అయోమయానికి గురి చేస్తున్నారని, తమ యూనియన్ పేరుతో వారు దరఖాస్తులు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్టుల ఉద్యమ నేత అని చెప్పుకుంటున్న నాయకుడికి సంబంధించిన నల్లగొండ జిల్లాలో నివేషన స్థలాల కేటాయింపు వ్యవహారంలో ఏం జరిగిందో జగద్విదితమే అన్నారు.జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన, చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సమాచార శాఖ ద్వారా ఈ ప్రక్రియ చేపట్టాలని, ఇందుకోసం ఆయా జిల్లాలలో జర్నలిస్టు యూనియన్ల ప్రతినిధులు,సీనియర్ పాత్రికేయులతో కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. మీడియా అకాడమీ అనేది తాను చేయాల్సిన బాధ్యతల నుండి పూర్తిగా వైదొలిగిందని, ఆ ఒక్కటి తప్ప అన్ని పనులు తానే చేస్తాననే విధంగా మీడియా అకాడమీ ఛైర్మన్ వ్యవహరించడం, అందుకు ముఖ్యమంత్రి, మంత్రులు సై అనడం సరైంది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో గానీ,మీడియా అకాడమీ నిర్వహణలో గానీ గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు ఈ ప్రభుత్వంలో జరగకూడదని, అలా జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రభుత్వం జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు.రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీలను పరిగణనలోకి తీసుకోవాలని,సొసైటీలలో లేని అర్హులైన జర్నలిస్టుల జాబితాను ప్రభుత్వం రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల విషయంలో ఒక యూనియన్ చేస్తున్న తప్పుడు ప్రచారాలతో జర్నలిస్టులు ఆందోళన చెందవద్దని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జర్నలిస్టు సంఘాల భాగస్వామ్యం లేకుండా జర్నలిస్టు నివేశన స్థలాల సమస్యను పరిష్కరించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు.

# గ్రామ పాలనలో నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు, స్కిల్ డెవలప్మెంట్ సర్వే అక్టోబర్ 10 లోపు పూర్తి చేయాలి

### మేజర్ గ్రామ పంచాయతీలో నిధుల సర్దుబాటు ప్రకారం పనుల ప్రతిపాదనలు సమర్పించాలి

### ప్రతి గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్ నెలాఖరు వరకు పూర్తి స్థాయిలో పని చేయాలి

### మేజర్ గ్రామ పంచాయతీల పని తీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ –05 అక్షరం న్యూస్‌బీ**



గ్రామ పాలనలో నిర్దేశిత లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి గ్రామ పంచాయతీల పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిశీలించి అక్టోబర్ 10 లోపు పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. చెరువుల ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ పరిధిలోకి లే ఔట్లు వస్తున్నాయో లేదో నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి అవసరమైన డాక్యుమెంట్లను పలు మార్లు దరఖాస్తుదారులకు ఫోన్ చేసినప్పటికీ సమర్పించని దరఖాస్తులను షార్ట్ ఫాల్ పెట్టి రివర్ట్ చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో పన్ను వసూలు చాలా తక్కువగా ఉందని, అక్టోబర్ నెలాఖరు వరకు నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పన్ను వసూలు చేయాలని కలెక్టర్ పంచాయతి కార్యదర్శులకు సూచించారు. గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉన్న నిధుల ప్రకారం చేపట్టాల్సిన ప్రాధాన్యత పనుల ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించాలని, ప్రతిరోజు చెత్త సేకరణ జరగాలని, అక్టోబర్ నెలాఖరు వరకు సేగ్రిగేషన్ షెడ్ల పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీలోని మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలు ప్రతి నెల అందేలా చూడాలని అన్నారు. పంచాయతీలలో వ్యాపారం నిర్వహించే వారు ట్రేడ్ లైసెన్సులు పొందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపీడీవో లు, ఎంపీఓ లు, పంచాయతీ సెక్రటరీ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

# దేవీ నవరాత్రి ఉత్సవంలో భాగంగా అన్నదాన కార్యక్రమం

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 05 అక్షరం న్యూస్:**



రామగిరి మండల నాగేపల్లి లో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మూడో వ రోజు అన్నపూర్ణాదేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి అన్నదాన కార్యక్రమంలో కమాన్పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ వేగోలోపు శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు మాజీ అధ్యక్షులు మ్యదరవేణ కుమార్ యాదవ్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ మట్ట రాజు, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు గద్దల శంకర్, కాపుర బోయిన భాస్కర్ ,మాజీ ఉపసర్పంచ్ చిట్టెంపల్లి అనిల్, వేగోలపు శ్రీనివాస్ గౌడ్, కొండవేన ప్రభాకర్ యాదవ్ కొండవెన సుధాకర్ యాదవ్ వేగోలపు క్రాంతి గండి సత్యనారాయణ మాచిడి లచ్చన్న కాట అనిల్ నేరెళ్ల సారయ్య వేగోలపు అనిల్ కట్ట మణికంఠ చారి కొల్లూరు ఓదెలు, భవాని మాతలు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 05 అక్షరం న్యూస్**



సింగరేణి సంస్థ రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో శనివారం స్థానిక జి.యం. కార్యాలయ ఆవరణలో స్వర్గీయ గడ్డం వెంకటస్వామి( కాక ) 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అథితులుగా హాజరై స్వర్గీయ గడ్డం వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 05 అక్టోబర్ 1929 నాడు జన్మించిన స్వర్గీయ గడ్డం వెంకటస్వామి భారత పార్లమెంటు సభ్యుడుగా,నిరు పేదల పెన్నిదిగా, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా, అందరూ అభిమానంగా ( కాకా) గా పిలుచుకునే వారు మామూలు స్థాయి నుండి అత్యున్నత స్థాయికి ఎదగడానికి వారు పేదలకు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన కృషి ఎంతో ఉందని,సింగరేణి ఉద్యోగులకు పెన్షన్ ఇప్పించడం, సింగరేణి సంస్థ బి.ఎఫ్.ఆర్ కు వెళ్లినప్పుడు వారు ఎంతగానో కృషి చేశారని, గొప్ప భావాలు కలిగిన రాజకీయ వేత్త, కోల్ బెల్ట్ ప్రాంతం తో ఎంతో అనుబంధం ఉన్న నాయకుడని అన్నారు. ఆ గొప్ప నాయకుడి జీవితాన్ని మనమందరం స్ఫూర్తిగా తీసుకొని సంస్థ అభివృద్ధితో పాటు, తెలంగాణ రాష్ట్ర పురోభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కోట రవీందర్ రెడ్డి, సంతోష్, ఎస్వోటుజిఎం లు జి.రఘుపతి,బి.సత్యనారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు పి.రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, పి.డి.సుధాకర్, కె.ఐలయ్య,బి.వి.సత్యనారాయణ, షబిరుద్దీన్ విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రస్తుతం ఉన్న రెవిన్యూ చట్టంలో మార్పులను తీసుకువచ్చి ..

## దేశానికే రోల్ మోడల్ గా ఉండేలా నూతన రెవెన్యూ (ఆర్ ఓ ఆర్ ) చట్టాన్ని తీసుకురానున్నామని తెలిపిన...రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ ల మంత్రి పొంగులేటి





ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)

హైదరాబాద్: ప్రస్తుతం ఉన్న రెవిన్యూ చట్టంలో మార్పులను తీసుకువచ్చి దేశానికే రోల్ మోడల్ గా ఉండేలా నూతన రెవెన్యూ (ఆర్ ఓ ఆర్ ) చట్టాన్ని తీసుకురానున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఉన్న రెవెన్యూ చట్టంలో తప్పొప్పులను సవరించి ,అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరించి నూతన చట్టాన్ని తీసుకువచ్చేందుకు ఉద్దేశించి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం, నెల్లికల్ గ్రామంలో నిర్వహించిన రైతుల ముఖాముఖి కార్యక్రమానికి మంత్రి శనివారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తెచ్చిన 2020 రెవెన్యూ చట్టం,ధరణి వల్ల రాష్ట్రంలోని రైతులు, ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని,, 2020 చట్టాన్ని అలాగే ధరణిలోని తప్పొప్పులను సవరించేందుకు దేశంలోని అన్ని రెవెన్యూ చట్టాలను పరిశీలించి మేలైన చట్టం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను సేకరించి పబ్లిక్ డొమైన్ లో ఉంచినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని ,నూతన రెవెన్యూ చట్టంపై ప్రజల అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే చట్టం తీసుకురావాలని ,అలాగే ప్రధాన ప్రతిపక్ష పార్టీల సూచనలు సైతం పరిగణలోకి తీసుకొని అతి కొద్ది రోజుల్లోనే నూతన రెవెన్యూ చట్టాన్ని ప్రజల ముందుకు తీసుకురాబోతున్నామని మంత్రి వెల్లడించారు. అర్హులైన పేదవారికి. ప్రభుత్వ భూములు అందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని ,ప్రత్యేకించి తిరుమలగిరి సాగర్ లో కొంతమంది పొజిషన్లో ఉన్నప్పటికి పట్టాలు లేవని, పట్టాలున్న వారికి భూమిలేదని, అలాగే ఎవాక్యూవేషన్ ప్రాపర్టీ కి సంబంధించి, ఇతర ప్రభుత్వ భూములకు సంబంధించిన చేస్తున్న సర్వే పూర్తయిన తర్వాత సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని తెలిపారు. తిరుమలగిరి సాగర్లో సుమారు 13 వేల ఎకరాల కు బోగస్ పట్టా పాస్ పుస్తకాలు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చారని, ప్రభుత్వం పేదలకు మంచి చేయాలన్నదే తపన అని, ప్రభుత్వాస్తులన్నీ పేదవాడికి చెందాలని, పేదవాడికి చెందేలా ప్రభుత్వ నిర్ణయం ఉంటుందని చెప్పారు.

తిరుమలగిరి సాగర్ లోని 3500 నుండి 4 వేల ఎకరాలు అర్హులైన పేదవారికి పట్టాలు ఇవ్వాల్సి ఉందని, డిసెంబర్ 9న రాష్ట్ర ముఖ్యమంత్రిని నాగార్జునసాగర్ నియోజకవర్గానికి తీసుకువచ్చి ఇక్కడే బహిరంగ సభ ఏర్పాటు చేసి నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వేలాది ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచుతామని మంత్రి వెల్లడించారు.

గతంలో చెప్పినట్లుగానే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, నెలాఖరులోపు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు మొదటి విడతన 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని , నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 5000 ఇండ్లు ఇస్తామని మంత్రి ప్రకటించారు. గతంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి సర్టిఫికెట్లు లేక బ్యాంకులో మార్టేజ్ లో ఉన్న వాటిని ఆ మార్ట్ గేజ్ అప్పు నిలిపివేసి లబ్ధిదారులకే ఆ ఇండ్లు సొంతం అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.అలాగే గతంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై గృహనిర్మాణ శాఖలో ఉన్న హక్కు పత్రాలు పెండింగ్ లో ఉన్నాయని, ఆ పెండింగ్ ను క్లియర్ చేసి లబ్ధిదారులందరికీ ఆ హక్కు పత్రాలు ఇచ్చేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ ధరణితో ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ధరణిలోని తప్పులను, పాత చట్టంలోని తప్పులను సరి చేసేందుకు తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం సంతోషమని, గత రెండు నెలలుగా రెవెన్యూ అధికారులు నిర్విరామంగా కృషి చేస్తున్నారని, తిరుమలగిరి సాగర్ లోని భూముల సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఫారెస్ట్ భూములకు సంబంధించి సంయుక్త తనిఖీలు నిర్వహించి , ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇవ్వాలని, అలాగే రిహాబిలిటేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల్లో సైతం గతంలో పట్టాలు ఇచ్చినప్పటికి ధరణిలో నమోదు కాక రుణమాఫీ వంటివి రైతులకు రాలేదని, అందువల్ల తిరుమల గిరి సాగర్ మాదిరిగానే అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాలలో సైతం సర్వే నిర్వహించాలని కోరారు.







# తాగూర్ విద్యాసంస్థలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు..

ఖమ్మం/వైరా అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)

వైరా స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ సంబురాలను విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతి పండుగని, కుల, మత ,వర్గ, తారతమ్యాలు లేకుండా అందరూ జరుపుకునే పండుగని బతుకమ్మ పండుగని దేశ ప్రజలంతా సుఖ, సంతోషాలతో జీవించాలని తెలుగు ఆడబిడ్డలు వేడుకొనే పండుగని కొనియాడారు. అనంతరం విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి వాటి చుట్టూ నృత్యాలతో బతుకమ్మల పాటలు పాడుతూ అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, అధ్యాపకులు నాగలక్ష్మి, చైతన్య, స్పందన ,ధనమ్మ,లత, ఎన్ ఎస్ ఎస్ పి ఓ లింగారావు, ప్రిన్సిపాల్ కృష్ణారావు, మజీద్, వేణు,రాము తదితరులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం ..




ఖమ్మం/వైరా అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్న మియాపురపు భవితకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా హంగర్ రిలీఫ్ కమిటీ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు పుట్టినరోజు పురస్కరించుకొని పదివేల రూపాయలను శనివారం ఎం ఆర్ కే టవర్ నందు ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలోఅందించారు. అనంతరం సభ్యులందరూ శు భాకాంక్షలు తెలియజేశారు. చింతోజు నాగేశ్వరరావుసీత దంపతులనుఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోక్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు సెక్రటరీ అబ్బూరిరమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ వనమా విశ్వేశ్వరరావు కొమిరి శెట్టి శ్రీధర్ చెరుకూరు శ్రీనివాసరావు హనుమాయమ్మ కాప గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 5/అక్షరంన్యూస్: ప్రమాదవశాత్తు నీటిలో ము నిగిమృతిచెందిన కమ్మరి బ్రహ్మం కుటుంబా న్ని ఎల్లారెడ్డి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు కురుమసాయిబాబాశనివారం పరామ ర్శించారుఎల్లారెడ్డి మండలకేంద్రం కొక్కొం డ గ్రామంలోనిమృతుడిఇంటికి వెళ్లి కుటుం బ సభ్యులకు ధైర్యాన్ని కల్పించి వారికి ఆర్థి క సహాయాన్ని అందజేశారుఈ విషయాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారుఆయనవెంట కాం గ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు

## బహుజన బతుకమ్మ పోస్టర్ ఆవిష్కరణ



హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 05(అక్షరం న్యూస్):

ఈ నెల 7న హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే బహుజన బతుకమ్మ వేడుకలకి ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని, ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను శనివారం భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామంలో పలువురు నాయకులు, మహిళలతో కలిసి జేఏసి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదుగుల సంపత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అరుణోదయ కళాబృందం వారిచే ప్రజా గాయకురాలు విమలక్క బహుజనులను ఉద్దేశించి ఆనాటి బతుకమ్మ ఏ విధంగా ఉందో చాటి చెప్పడానికి 7వ తేదీన హుస్నాబాద్ పట్టణానికి వస్తున్నట్లు తెలిపారు. మహిళల పైన పెరుగుతున్న అత్యాచారాలు ను నిరసిస్తూ, స్త్రీలు గౌరవంగా జీవించే హక్కును చాటి చెబుతూ బహుజనుల బతుకమ్మను ఊరు వాడల ఉద్యమంగా జరుపుకోవాలన్నారు. డి.జే లతో, కోలాటాలతో కాకుండా గతంలో ఏ విధంగా అయితే బతుకమ్మ పండుగను జరుపుకున్నామో, గుర్తు చేస్తూ పలు కార్యక్రమాలు చేపడుతూ బహుజనులను చైతన్యపరుస్తున్నామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ మహిళా సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని, బహుజన బతుకమ్మను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదుగుల సంపత్, ఎర్ర కార్తీక్, కొయ్యడ లలిత, రొంటాల గంగ, ఇల్లందుల సంపూర్ణ ,జయ, ఎడ్ల శంకర్ ,మాదుగుల దయాకర్, ప్రభాస్ ,గూడూరు విజయ్, సిద్దమల్ల రామకృష్ణ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అభయ మొసగే అన్నపూర్ణాదేవి ..



ఖమ్మం/ వైరా అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)

వైరా లోని జై దుర్గ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎండిఓ ఆఫీస్ దగ్గర దుర్గామాత అమ్మవారిని ప్రతిష్టించారు తొలి రోజున బాలా త్రిపుర సుందరి దేవి శ్రీ గాయత్రీ దేవి శనివారం అశ్విజ శుద్ధ తదియ నాడు శ్రీ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు ప్రతిరోజు అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అభయ మిచ్చే శ్రీ అన్నపూర్ణాదేవి భక్తులు భక్తిశ్రద్ధలతో కొలిచి తీర్థ ప్రసాదములు స్వీకరించారు జై దుర్గ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పెరుగు వర కృష్ణ ప్రసాద్ సహకారంతో పెరుగు గోపాల నరసింహారావు రమాదేవి దంపతు లు దుర్గామాత విగ్రహాన్ని అందించారు. గాయత్రీ దేవి అమ్మవారి పూజా కార్యక్రమాల్లో నంబూరు రామారావు శ్రీదేవి దంపతులు పీటల మీద కూర్చొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోకమిటీ సభ్యులు మిరియాల శ్రీనివాసరావు భానోత్ విజయకుమార్ షేక్ అన్వర్ పసుపులేటి తిరుపతమ్మ శ్రీ పాలిశెట్టి తిరుపతమ్మ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అత్యధిక సంఖ్యలో బిజెపి సభ్యత్వాన్ని నమోదు చేయడమే మా లక్ష్యం...

### ఖమ్మం భాజపా పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోద రావు





ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)

బిజెపి పార్టీ తర్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండలో విస్తృత స్థాయి

సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. తల్లాడలో జరిగిన కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి తాంద్రవినోద రావు ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు పాల్గొని విస్తృతస్థాయిలో సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే గత పది సంవత్సరాల కాలము నుంచి అత్యంత సభ్యత్వం ఉన్నటువంటి ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలిపారు.

ఈ అత్యధిక సభ్యత్వం గల పార్టీ నుంచి వచ్చిన నాయకుడే మన భారత ప్రధాని నరేంద్ర మోడీ అని తెలిపారు. ఆయన బాటలోనే మన పయనం అని అన్నారు. ఖమ్మం పార్లమెంటు పరిధిలో అత్యధిక సంఖ్యలో సభ్యత్వాన్ని నమోదు చేయాలని ఆక్రమంలోనే సభ్యత్వ నమోదు కార్యక్రమం ఖమ్మం పార్లమెంట్ వ్యాప్తంగా విస్తృత స్థాయిలోసభ్యత్వం నమోదు అవుతుందని ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వాన్ని నమోదు చేస్తున్నారని తెలిపారు. పార్లమెంటరీ పరిధిలో ఎక్కడికి ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు భాజాపాకు బ్రహ్మరథం పడుతున్నారని స్వచ్ఛందంగా యువత మహిళలు రైతులు కార్మికులు రైతు కూలీలు సంబంద వర్గాల వారు భాజపారో స్వచ్ఛందంగా చేరుతున్నారని తెలిపారు. ఆ ప్రజల యొక్క ఉత్సాహమే మరలా నేను పార్లమెంటు అభ్యర్థి అవడం ఖాయం అనిపిస్తుందని అన్నారు. ఖమ్మం ఖిలాపై కాషాయపు జెండాను ఎగురవేయడం ఖాయం అనిపిస్తుందని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన వలె తెలంగాణలో కూడా భాజాపా పాలన రావాలని ప్రజలు ఓవెళ్లోరుతున్నారని అన్నారు.కొద్ది రోజుల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో భాజపా పోటీ చేస్తుందని తెలిపారు. గెలుపే లక్ష్యంగా మా కార్యచరణ ఉంటుందన్నారు.రాష్ట్రములోని ప్రజా పాలన ప్రజలను అపహాస్యం చేసే పాలనగా ఉందన్నారు. వర్షాలు వచ్చి 40 రోజులు కావస్తున్న రైతుల నష్టపోయినటువంటి రైతాంగానికి ఇంతవరకు నష్టపరిహారం చెల్లించ లేదన్నారు. తక్షణమే నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వారు అన్నట్లుగా రుణమాఫీని చేయలేదన్నారు రైతు భరోసా రైతులకు రైతు కూలీలకు ఊసే లేదన్నారు. నిరుద్యోగులకు

భృతి లేదన్నారు మహిళలకు చేయూత లేదన్నారు. ఇదే వారి ప్రజా పాలనకు అద్దం పడుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులకు బేషరతుగా రుణమాఫీ చేయాలని రైతులకు రైతు కూలీలకు కౌలు రైతులకు రైతు భరోసాను చెల్లించాలని యువతకు నిరుద్యోగ భృతిని కల్పించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. రేపు రాబోయేఖరీఫ్ వరి పంటకు వారు అన్నట్లుగా 500 బోనస్ ని రైతుల చెల్లింపు మద్దతు ధర తో పాటు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కొర్రీలు లేకుండా వడ్లని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చినట్లుగా అన్ని పథకాలు తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో భాజాపా ప్రజలనుంచి పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి కృష్ణ కార్యదర్శులు తొండపు మధు రాయల రమేష్ పెరిక కిరణ్ యువ మోర్చా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి సుధాకర్ చల్ల నరేష్ నాయకులు నాగాచారి కె రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవు నీవే అఖిల జగాలకు ..





- గ్రామాల్లో మండపాల్లో ఆలయాల్లో కొలువైన అమ్మవారు ....
- బతుకమ్మలను పేర్చి ఆడిపాడుతున్న మహిళలు..

ఖమ్మం/ వైరా అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)

అమ్మలగన్న అమ్మ ముగ్గరమ్మల మూలపుటమ్మ కొలువుదీరింది. దేవీ నవరాత్రులుప్రారంభమైన సందర్భంగా ప్రతి ఊర్లో వాడల్లో అమ్మవారిని నెలకొల్పారు. మండలంలోని గ్రామ గ్రామానఅమ్మవారి మండపాలకు భక్తులు పోటెత్తారు. తొమ్మిది రోజుల పాటు ఉత్సవాల నిర్వహించేల కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. వైరా లోని శ్రీ కోదండ రామాలయం లో శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు బతుకమ్మ ఉత్సవాలు జోరుగా సాగుతున్నాయి. దేవీ నవరాత్రులలో మూడో రోజున శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంతో భక్తులకు అమ్మవారుదర్శనం ఇచ్చారు బతుకమ్మ ఉత్సవాల లో మహిళలు బతుకమ్మలను పేర్చి భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజించారు. ప్రతిరోజు కుంకుమపూజలు నిర్వహిస్తున్నారు సాయి బాబా మందిరంలో రెండు కార్యక్రమాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని చాటుతున్నారు. ప్రతి గ్రామంలో సంబరాలు మిన్నంటుతున్నాయి. అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.రంగురంగుల పూలు తీసుకొచ్చి బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ చిన్నారుల నుంచి పెద్దల వరకు మహిళలు బతుకమ్మలతో ఆటపాటలతో సంబరాలు జరుపుకుంటున్నారు కోలాటలతో నృత్యాలుతో సందడి చేస్తున్నారు.ఉత్తమ ప్రతిభతో పేర్చిన బతుకమ్మలకు బహుమతులు అందిస్తున్నారు.మందిరంలో ప్రతి రోజు లలిత సహస్రనామ పారాయణం మాదినేని సునీత రంగా వాసవి ఆధ్వర్యంలో ప్రతిరోజు సాయంత్రం నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు భక్తులు ఉదయం సాయంత్రం అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు అవుతూ తీర్థ ప్రసాదములు అందుకుంటున్నారు ప్రతిరోజు పూజ కార్యక్రమాలు బ్రహ్మశ్రీ రంగు భట్ల ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో



నిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో అధ్యక్షులు పొడపాటి నాగేశ్వరరావు నల్లమోతు వెంకటేశ్వరరావు మిద్దె చిన్న సుబ్బారావు తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి మాదినేని దుర్గా ప్రసాద రావుస్వామి రంగా సత్య నారాయణ స్వామి చిట్యాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాణి వివేకానంద విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు ..







ఖమ్మం/ వైరా అక్టోబర్ 5 (అక్షరంన్యూస్)

వైరా స్థానిక వాణి వివేకానంద విద్యాలయం

నందు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగాను పాఠశాల లో పనిచేస్తున్న మహిళ టీచర్ అందరూ అనేక రకాల పువ్వులతో బతుకమ్మను తయారు చేశారు. పాఠశాలలో చదువుతున్న ఆడపిల్లలు మరియు వారి తల్లిదండ్రులు కూడా తారక బతుకమ్మను తయారు చేసి స్కూల్ కి తీసుకొని వచ్చారు అనేక రకాల పాఠశాల కోలాటాలతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చుండూరు కోటేశ్వరావు మాట్లాడుతూ బతుకమ్మ పండగ మన రాష్ట్ర పండగ అని తెలియజేశారు. సంప్రదాయం ప్రత్యేక అన్యక ఆడబిడ్డలతో ఊపిరితో వేడుకలు చాలా అచ్యుతమైన వారి తయారుచేసిన అనంతరం టెంపుల్ సంస్థ వారు బతుకమ్మ ఆడిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ జనార్ధన్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అక్కచెల్లెళ్లతో క్యాంపు కార్యాలయంలో కుటుంబ సమేతంగా బతుకమ్మ సంబరాలో పాల్గొన్న శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మనాలి దంపతులు



జ్యోతి నగర్ అక్టోబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం రాత్రి అక్క చెల్లెల తో బతుకమ్మ సంబరాల్లో శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ వీరి సతీమణి మనాలి ఠాకూర్ దంపతులు పాల్గొన్నారు. మహిళలతో బతకమ్మ ఆడుతూ సంబరాల్లో పాలుపంచుకున్నారు. క్యాంపు కార్యాలయంలో హాజరైన మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు. ఈ విషయమై ఆయన ఒక ప్రకటన చేస్తూ తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రకృతిని పూజిస్తూ రంగు రంగుల పూలతో జరుపుకునే బతుకమ్మ తెలంగాణ లో అత్యంత ముఖ్యమైన పండుగ అని అన్నారు.

మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని ఈ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఎంగిలిపూల నుంచి సద్దుల పబడుగా వరకూ అందరూ ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, వారి కష్టాలను తొలగించాలని శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ప్రార్థించారు.



# మతాంతర వివాహంపై ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నా

## నటి ప్రియమణి మనోగతం



దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లోనూ నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు ప్రియమణి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, పర్సనల్ లైఫ్ గురించి మాట్లాడారు. ముస్తాఫారాజ్‌తో వివాహం తర్వాత తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. ముస్తాఫా రాజ్ నాకు ఎంతో కాలం నుంచి తెలుసు. మా అభిప్రాయాలు, ఇష్టాయిష్టాలు కలవడంతో పెద్దల అంగీకారంతో వివాహం చేసుకున్నాం. 2016లో నిశ్చితార్థమైన నాటినుంచి నేను ఎన్నో విమర్శలు ఎదుర్కొంటున్నా. వేరే మతానికి చెందిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడాన్ని తప్పుబడుతూ పలువురు నన్ను ట్రోల్ చేశారు. ఇప్పటికీ చేస్తున్నారు కూడా. కొన్ని సందర్భాల్లో నేను వాటికి ప్రాధాన్యం ఇవ్వను. అయినప్పటికీ వారి మాటలు నన్నెంతో బాధించాయి. కులమతాలకతీతంగా పెళ్లి చేసుకున్న స్టార్లు ఎంతోమంది పరిశ్రమలో ఉన్నారు. కానీ, ఈ విషయంలో నన్నే ఎక్కువగా విమర్శించారు. ప్రేమ రెండు మనసులకు సంబంధించిన విషయం. ఆర్థికస్థిరత్వం, ప్రాంతం, భాష.. ఇలాంటి వ్యత్యాసాలు ప్రేమకు ఉండవని ప్రియమణి చెప్పారు. 'జవాన్'తో గతేడాది ప్రేక్షకులను అలరించారు ప్రియమణి. ఈ ఏడాది ఆమె నటించిన మూడు ప్రాజెక్ట్‌లు విడులయ్యాయి. 'మైదాన్', 'ఆర్టికల్ 370' మిశ్రమ స్పందనలకు పరిమితమయ్యాయి. 'భామాకలాపం 2'తో పాజిటివ్ టాక్ అందుకున్నారు. 2022లో విడుదలైన 'భామాకలాపం'కు కొనసాగింపుగా ఇది వచ్చింది. ప్రస్తుతం ఆమె కన్నడ, మలయాళంలో సినిమాలు చేస్తున్నారు.

# తెలుగు సినిమా అంతా నా వెనక నిలబడింది: నాగ్



'నేను ఎప్పుడూ కూడా చాలా బలమైన వ్యక్తినని అనుకుంటూ ఉంటాను. ఇక నా కుటుంబ రక్షణ విషయానికి వస్తే, నేనొక సింహాన్ని. అదృష్టవశాత్తూ మొత్తం తెలుగు చలనచిత్ర పరిశ్రమ మాకు అండగా నిలబడేందుకు ముందుకు వచ్చింది. ఇది మా నాన్నగారి గొప్పతనం, ఆశీస్సులుగా భావిస్తున్నాను అంటూ తాజాగా కింగ్ నాగార్జున నుండి ఓ మెసేజ్ వచ్చింది. తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదస్పద కామెంట్స్ ఎంతగా వైరల్ అయ్యాయో తెలిసిందే. కేటీఆర్‌ని టా÷-గ్గ÷ట్ చేసే క్రమంలో ఆమె అక్కినేని ఫ్యామిలీపై కూడా కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై అక్కినేని ఫ్యామిలీ అంతా రెస్పాండ్ అయింది. అక్కినేని ఫ్యామిలీనే కాదు.. మొట్టమొదటిసారి తెలుగు సినిమా ఇండస్టీ కూడా ఒక్క తాటిపైకి వచ్చి కొండా సురేఖ కామెంట్స్‌ని ఖండించారు. కొందరైతే ఆమెపై ధ్వజమెత్తారు కూడా. ఈ విషయంపై మంత్రి కొండా సురేఖపై నాగార్జున పరువునష్టం దావా కూడా వేశారు. అయితే.. కింగ్ నాగార్జునకు ఇండస్టీ మొత్తం సపోర్ట్ చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. అయితే ఇదే నాగార్జున గతంలో ఒకసారి తెలుగు సినిమా ఇండస్టీ కష్టాలలో ఉన్నప్పుడు చేసిన కొన్ని కామెంట్స్‌ని నెటిజన్లు బయటికి తీస్తున్నారు. ఏపీకి వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీని ఎన్ని ముప్పుతిప్పలు పెట్టాడో తెలిసిందే. మరీ ముఖ్యంగా సినిమా టికెట్ల ధరల విషయంలో దారుణంగా ప్రవర్తించి, సామాన్యుడికి వినోదం అందాలంటూ నానా యాగీ చేశారు. ఆ టైమ్‌లో నాగార్జున సినిమా విడుదలవుతుండగా.. ఓ రిపోర్టర్‌లో ఈ టికెట్ల ధరలతో మీకు ఇబ్బంది లేదా? అంటే నాకేం ఇబ్బంది లేదు.. నా సినిమాకు ఆ టికెట్ల ధరలు ఓకే అంటూ.. ఇండస్టీ అంతా ఇబ్బంది పడుతున్న సమయంలో నా దారి నాదే అనేలా స్పందించారు. ఇప్పుడదే వీడియోను నెటిజన్లు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.

# తొలినాళ్లలో ఎంతో కష్టపడాల్సి వచ్చింది: తృప్తి

'యానిమల్' సినిమాలో నటించి విశేష క్రేజ్ సొంతం చేసుకున్నారు త్రిప్తి డిమ్రి. తన అందచందాలతో యూత్ ఆడియన్స్‌ను కట్టిపడేశారు. ఇటీవల 'బ్యాడ్ న్యూజ్' అంటూ విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకువచ్చారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ.. తన కెరీర్ ప్రారంభ రోజులను గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తనకు నటన గురించి ఏం తెలియదన్నారు.



చ ద ు వ ల ో రాణించలేకపోయాను. దీంతో మోడలింగ్ వైపు రావాలని నిర్ణయించుకున్నా. ఈ విషయం నా తల్లిదండ్రులకు చెబితే వారు అంగీకరించలేదు. అయినా పట్టుదలతో అడుగుపెట్టాను. ఇండస్ట్రీలోకి వచ్చిన తొలినాళ్లలో ఫొటోగ్రఫీ డైరెక్టర్, పాయింట్ ఆఫ్ వ్యూ షాట్ అంటే ఏంటో తెలియదు. అప్పటికి నేను నటనలో కనీసం ఓనమాలు కూడా నేర్చుకోలేదు. విభిన్నంగా ప్రయత్నించాలనుకున్నా. తోటి నటీనటులతో కలిసి ప్రతీ సన్నివేశాన్ని చర్చించేదాన్ని. ఇక్కడికి వచ్చి సరైన నిర్ణయం తీసుకున్నానా అని ఎన్నోసార్లు ఆలోచించాను. 'లైలా మజ్ను' సమయంలో సెట్స్‌లో ప్రతిరోజూ ఏడ్చేదాన్ని. వాళ్లు చెప్పే భాష నాకు అర్థమయ్యేది కాదు. ఇంటికెళ్లి పాత్ర డైలాగులు ప్రాక్టీస్ చేసేదాన్ని' అంటూ కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం త్రిప్తి మూడు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనీస్ బజ్మీ దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. విద్యాబాలన్, మాధురీదీక్షిత్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ ఏడాది దీపావళికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు 'ధడక్ 2' లోనూ త్రిప్తి కనిపించనున్నారు.

# రజనీ ఆరోగ్యమే మాకు ముఖ్యం

## దర్శకుడు లోకేశ్ కనగరాజ్



సూపర్ స్టార్ రజనీకాంత్ ఆరోగ్యం కంటే తమకు సినిమా ఎక్కువేమీ కాదని దర్శకుడు లోకేశ్ కనగరాజ్ అన్నారు. రజనీకాంత్ ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. చికిత్స అనంతరం కోలుకున్న ఆయన గురువారం రాత్రి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఇదిలా ఉండగా, రజనీకాంత్ ఆరోగ్యం విషయంలో 'కూలీ' చిత్ర బృందాన్ని తప్పుబడుతూ పలు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిని ఉద్దేశించి చిత్ర దర్శకుడు లోకేశ్ కనగరాజ్ స్పందించారు. ఆయా వార్తల్లో నిజం లేదని.. అలాంటి ప్రచారాలు చూస్తుంటే ఎంతో బాధగా ఉందని అన్నారు. విషయంలో దర్శకుడు లోకేష్ కనగరాజ్ మాట్లాడుతూ.. సూపర్ స్టార్ రజనీకాంత్‌గారి అనారోగ్యం విషయంలో 'కూలీ' టీమ్‌పై వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు. దాదాపు నెల రోజుల క్రితం వైజాగ్ షెడ్యూల్‌లో తన ఆరోగ్యం గురించి రజనీకాంత్ మాతో చెప్పారు. తానొక సర్జరీ చేయించుకోవాల్సి ఉందన్నారు. ఈ క్రమంలోనే మేము సెప్టెంబర్ 28 నాటికి ఆయనకు సంబంధించిన ముఖ్యమైన షూటింగ్ పోర్షన్ మొత్తం పూర్తి చేశాం. 30వ తేదీన ఆయన ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. నేను ఆయనతో మాట్లాడాను. ఆయన ఆరోగ్యం కంటే మాకు షూటింగ్ ముఖ్యం కాదు.

# రామారావు పల్లి బసంత్‌నగర్‌లలో బిజెపి సభ్యత్వ నమోదు

జ్యోతి నగర్ అక్టోబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



రామగుండం బిజెపి ఇంచార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో రామారావు పల్లి బసంత్‌నగర్‌లలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం. శనివారం నిర్వహించారు. రెండు గ్రామాల్లో వీధి వీధి తిరుగుతూ బిజెపి ఆశయాలు వివరిస్తూ సంధ్యారాణి ప్రజలను బిజెపిలో సభ్యులుగా చేర్చుకున్నారు. అనేక మంది ఉత్సాహంగా బిజెపి సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు వచ్చారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అండగా ఉంటుందని రామగుండం నియోజకవర్గంలో తామంతా అండగా ఉంటామని ప్రజలకు వివరిస్తూ బిజెపి సభ్యత్వాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని బిజెపి సభ్యత్వాన్ని స్వీకరించారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా, సంధ్యారాణి మాట్లాడుతూ, బిజెపి సభ్యులుగా చేరడం ద్వారా ప్రజలు పార్టీ సిద్ధాంతాలకు మద్దతు ఇవ్వడమే కాకుండా, దేశ అభివృద్ధి కోసం కృషి చేసే అవకాశం కూడా పొందుతారని చెప్పారు. రాబోయే ఎన్నికలలో బిజెపి విజయాన్ని సాధించడంలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసి మోర్చా కార్యవర్గ సభ్యులు పిడుగు క్రిష్ణ,బంగ మహేష్,జెట్ పట్ తిరుపతి,ఊర వెంకటేష్,చిన్నన్న,పద్మ స్థానిక నాయకులు, కార్యకర్తలు, మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు..

# పాకిస్థాన్ డ్రెస్సింగ్ రూమ్‌లో అంతర్గత కలహాలు ఎక్కువ

## భారత జట్టు వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్

ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్ జట్టు కష్టకాలంలో ఉంది. ఆసియా కప్ 2023 నుంచి జట్టు ఒక్కో విజయం కోసం తెగ పోరాడుతుంది. 2023 ప్రపంచ కప్‌లో జట్టు సెమీ-ఫైనల్‌కు చేరుకోకపోవడం, ఇక 2024 %ు%20 ప్రపంచ కప్‌లో మొదటి రౌండ్ నుండి నిష్క్రమన., ఇప్పుడు బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌లో ఓటమి, కెప్టెన్సీని తరచూ మార్చడం వంటి కారణాలతో జట్టులో అస్థిరత వాతావరణం నెలకొంది. ఈ విషయంపై తాజాగా భారత క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఆందోళన వ్యక్తం చేశాడు. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత బాబర్ ఆజం జట్టు కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్‌కు ముందు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇప్పుడు మరోసారి కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఈ పరాజయాలు పాకిస్థాన్ అభిమానులను నిరాశపరిచాయి. అలాగే పాకిస్థాన్ డ్రెస్సింగ్ రూమ్‌లో అంతర్గత కలహాలు కూడా ఉన్నాయి. కెప్టెన్సీలో తరచూ మార్పులు చేయడం వల్ల జట్టులో గందరగోళం ఏర్పడిందని, ఆటగాళ్లు జట్టు విజయం కంటే తమ వ్యక్తిగత ఆటలపైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నారని భారత జట్టు వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ఈ విషయంపై అశ్విన్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ క్రికెట్ ప్రస్తుత పరిస్థితి, వారు ఎదుర్కొంటున్న దశను చూస్తుంటే నేను చాలా బాధగా ఉన్నానని తెలిపాడు. చాలా మంది అనుభవజ్ఞులైన క్రికెటర్లు పాకిస్థాన్ తరపున ఆడారు. పాకిస్థాన్ చాలా మంచి జట్టు. క్రికెటర్ల కోణంలో చూస్తే.. క్రికెట్ ఆడేందుకు గర్వపడే దేశం. తరచుగా సారథులను మార్చడం వల్ల అక్కడ అయోమయం నెలకొందన్నాడు. ఇప్పటి నుంచైనా ప్లేయర్లు వ్యక్తిగత ప్రదర్శన పై దృష్టి సారించాలని అశ్విన్ అన్నాడు. ఇంకా చెప్పాలంటే పాకిస్థాన్ దేశ క్రికెట్ ప్రస్తుత పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నాడు. ఇక టీం పరిస్థితి చూస్తుంటే జాలివేస్తోందని., ఒకవేళ అక్కడ నైపుణ్య ఆటగాళ్లకు ఏదైనా కొదవ ఉందా అంటే అలాంటిది ఏం లేదని., చాలా మంచి ప్లేయర్లు అందుబాటులో ఉన్నారని తెలిపాడు. కాకపోతే.. వారి క్రికెట్ బోర్డులో చోటు చేసుకుంటున్న ఘటనల నేపథ్యంలో ఆ జట్టు పతనావస్థకు చేరుకుందని., ముఖ్యంగా కుర్చీలాటతో మరింత దిగజారుతోందని అంటూ.. ఆ జట్టు దాదాపు 1000 రోజులుగా మ్యాచ్ గెలవలేదంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అశ్విన్ మాట్లాడాడు.

# రన్ అవుట్‌పై గందరగోళం..



మహిళల టీ20 ప్రపంచ కప్ 2024 ప్రారంభమైన సంగతి తెలిసిందే. మరుసటి రోజు పెద్ద దుమారం చెలరేగింది. ఇందులో టీమిండియా బలిపశువుగా మారింది. యూఏఈ వేదికగా జరుగుతున్న ఈ ప్రపంచకప్‌లో నాలుగో మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్ జట్లు తమ తొలి మ్యాచ్‌లో తలపడ్డాయి. దుబాయ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టీమిండియా మొదట బౌలింగ్ చేసింది. ప్రపంచకప్ వంటి ఈవెంట్లలో ఇంతకుముందు ఇలాంటివి చాలా అరుదుగా కనిపిస్తుంది. అయితే, భారత జట్టు బౌలింగ్ సమయంలో ఈ వివాదం చెలరేగడం గమనార్హం. అంపైర్ తప్పిదం వల్ల టీమిండియా చేతికి చిక్కిన వికెట్‌ను చేజార్చుకుంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ చాలాసేపు వాదిస్తూనే ఉంది. అయితే, భారత కోచ్ కూడా డ్రెస్సింగ్ రూమ్ నుంచి బయటకు వచ్చి ఫోర్త్ అంపైర్‌ను ప్రశ్నించాడు. అక్టోబర్ 4 శుక్రవారం దుబాయ్‌లో జరిగిన ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఈ వివాదమంతా చోటుచేసుకుంది. న్యూజిలాండ్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. భారత స్పిన్నర్ దీప్తి శర్మ తన ఇన్నింగ్స్ 14వ ఓవర్లో బౌలింగ్ చేస్తోంది. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ ఎమిలీ కర్ తన ఓవర్ చివరి బంతిని లాంగ్ ఆఫ్ వైపు ఆడింది. త్వరగా ఒక పరుగు పూర్తి చేసింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అక్కడ ఫీల్డింగ్ చేస్తున్నప్పటికీ ఆమె వెంటనే బంతిని అందించలేకపోయింది. ఇది చూసిన న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్స్ ఇద్దరూ రెండో పరుగు కోసం పరుగెత్తారు. అయితే, హర్మన్‌ప్రీత్ బౌలింగ్‌లో నేరుగా వికెట్ కీపర్‌కు బంతిని అందించింది. దీంతో కీపర్ అమేలీని రనౌట్ చేసింది. ఇక్కడే మొత్తం వివాదం చోటు చేసుకుంది. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ పెవిలియన్‌కు తిరిగి వస్తున్న సమయంలో, ఫోర్త్ అంపైర్ ఆమెను బౌండరీ దగ్గర ఆపి వెనక్కి వెళ్లమని సూచించాడు. ఇది చూసి షాక్ తిన్న భారత ఆటగాళ్లు అంపైర్‌ను ప్రశ్నించారు. వాస్తవానికి విషయం ఏమిటంటే, ఇద్దరు ఆటగాళ్లు ఒక పరుగు తీసుకున్న సమయంలో అంపైర్ క్యాప్‌ను బౌలర్ దీప్తి శర్మకు తిరిగి ఇచ్చింది. దాంతో ఓవర్ ముగిసినట్లుగా ప్రకటించారు. దీని ఆధారంగా అంపైర్ రన్ అవుట్‌ను డెడ్ బాల్‌గా ప్రకటించి తిరస్కరించాడు. ఆ తర్వాత భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అంపైర్లను ప్రశ్నించడం ప్రారంభించింది. భారత ఆటగాళ్లు కూడా అంపైర్లను చుట్టుముట్టారు. అదే సమయంలో జట్టు ప్రధాన కోచ్ అమోల్ ముజుందార్ కూడా డ్రెస్సింగ్ రూమ్ నుంచి దిగి బౌండరీ దగ్గరకు వచ్చి ఫోర్త్ అంపైర్‌ను ప్రశ్నించడం మొదలుపెట్టాడు. బ్యాటర్ పరుగు తీస్తుంటే, ఓవర్ ముగిసినట్లు ఎలా ప్రకటిస్తారు? అంటూ చాలా సేపు ఫోర్త్ అంపైర్‌తో వాదించారు. న్-ఫీల్డ్ అంపైర్ల ప్రతిస్పందనతో అసంతృప్తి చెందారు. హర్మన్‌ప్రీత్, వైస్ కెప్టెన్ కూడా బౌండరీ దగ్గరకు వెళ్లి ఫోర్త్ అంపైర్‌ను ప్రశ్నించడం ప్రారంభించారు. రీప్లే చూస్తే, అంపైర్ హడావిడిగా ఓవర్ ముగిసిందని ప్రకటించాడని, ఆపై న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ రెండవ పరుగు కోసం పరిగెత్తినప్పుడు ఆపలేదని స్పష్టంగా కనిపించింది. అయితే, ఈ నిర్ణయానికి టీమిండియా అంగీకరించక తప్పలేదు. ఆ తర్వాతి ఓవర్ రెండవ బంతికి అమేలీ క్యాచ్ అవుట్ అయింది. భారత జట్టు దాని ప్రతిఫలాన్ని అందుకుంది.



# ప్రాక్టీస్ మొదలు పెట్టిన టీమిండియా..

భారత్- బంగ్లాదేశ్ మధ్య తొలి టీ20 మ్యాచ్ గ్వాలియర్‌లో జరుగనుంది. అందులో భాగంగా ఇరు జట్లు తొలి టీ20 కోసం గ్వాలియర్ చేరుకున్నాయి. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా నెట్ సెషన్‌లో విపరీతంగా చెమటలు పట్టిస్తుంది. ఈ సందర్భంగా టీమిండియా ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్ ఆధ్వర్యంలో ఫీల్డింగ్‌లో కొన్ని టిప్స్ చెప్పాడు. క్యాచ్?లు పట్టడం, త్రో చేయడం వంటివి ప్రాక్టీస్ చేశారు. కాగా.. భారత క్రికెట్ నియంత్రణ మండలి తన సోషల్ మీడియా హ్యాండిల్‌లో టి దిలీప్ ఆటగాళ్లకు ఫీల్డింగ్ టిప్స్ ఇస్తున్న వీడియోను షేర్ చేసింది. బీసీసీఐ అప్‌లోడ్ చేసిన వీడియోలో.. గ్వాలియర్‌లో పూర్తి ఉత్సాహంతో సన్నద్ధమవుతున్నట్లు బిసిసిఐ ట్వీట్ యొక్క శీర్షికలో రాసింది. భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లో తొలి మ్యాచ్‌కు ముందు టీమ్ ఇండియా తన ఫీల్డింగ్ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంది. దిలీప్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్చాటే పర్యవేక్షణలో భారత ఆటగాళ్లు తమ 'త్రోయింగ్' నైపుణ్యాలు, 'అవుట్‌ఫీల్డ్ క్యాచింగ్'లను ప్రాక్టీస్ చేశారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా, ఇతర యువ ఆటగాళ్లు కొన్ని అద్భుతమైన క్యాచ్‌లు పట్టారు. గ్వాలియర్‌లో తొలి మ్యాచ్ అనంతరం తదుపరి రెండు మ్యాచ్‌లు ఢిల్లీ, హైదరాబాద్‌లో జరగనున్నాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609